APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బిజెపి కసరత్తు

నేడు అభ్యర్థిని ఖరారు చేసేందుకు నేతల భేటీ

2లో..

తారా జువ్వలా దూసుకెళ్తున్న

## బంగారం ధరలు

24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,23,420

కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలు

న్యూఢిల్లీ,: బంగారం ధర రోజురోజుకూ దూసుకెళ్తోంది. రోజుకో కొత్త రికార్డు సృష్టిస్తూ అందనంత ఎత్తుకు చేరుకుంటోంది. ట్రంప్ టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులు, కేంద్రీయ బ్యాంకుల కొనుగోళ్లు కలిసి పుత్తడికి ఇన్నాళ్లు డిమాండ్ పెంచగా.. బంగారం ధరకు పట్టపగ్గాల్లేకుండా పోయింది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420కి చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,700 పలుకుతోంది. అటు కిలో వెండి ధర కూడా రూ.లక్షన్నర దాటింది.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | మంగళవారం, 7 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 38 | పేజీలు 12 | వెల : 5/-

## రాయదుర్గంలో ఎకరా రూ.177 కోట్లు

### 7.67 ఎకరాలను సొంతం చేసుకున్న ఎంఎస్ఎన్ సంస్థ

**హైదరాబాద్:** నగరంలోని గచ్చిబౌలికి అత్యంత సమీపంలో.. పారిశ్రామికీకరణకు గుండెకాయ లాంటి రాయదుర్గంలో ప్రభుత్వ భూమికి రికార్డు స్థాయి ధర వచ్చింది. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) నిర్వహించిన భూవేలంలో..గరిష్ఠ స్థాయిలో ఎకరాకు రూ.177 కోట్ల ధర పలికింది. ఎటువైపు చూసినా పొడవాటి ఫ్లైఓవర్లు, ఆకాశాన్ని తాకే భవనాలు కనిపించే అత్యంత ఖరీదైన, అతి ప్రాధాన్యం కలిగిన ఈ ప్రాంతంలో 18.67 ఎకరాల ప్రభుత్వ భూవేలానికి టీజీఐఐసీ ఏర్పాట్లు చేసింది. ఇందులో సర్వే నంబరు 83/1లో ప్లాట్ నంబరు 19లో 11 ఎకరాలు.. ఇదే సర్వే నంబరులో ప్లాట్ నంబరు

## వరుసగా రెండోరోజూ ట్రాఫిక్ జామ్

### హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఇక్కట్లు

### ఎల్‌బి నగర్ మెట్రో వద్ద కిలోమీటర్ వరకు క్యూ



**హైదరాబాద్, చెన్నూరి అన్వేషి(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)** దసరా సెలవులకు వెళ్లిన వారు తిరిగి రావ డంతో వరుసగా రెండోరోజూ విజయ వాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. నల్గొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రాకపోకలు స్తం భించిపో యాయి. దీంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పెద్దకాపర్తి, చిట్యాల వద్ద వం తెన నిర్మాణ పనుల వల్ల ఈ సమస్య ఏర్పడింది. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు

-మిగతా 2లో

## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు... కటింగ్ మాస్టర్

రిబ్బన్ కట్ చేయడం లేదంటే...పథకాలు కట్ చేయడం

మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఎలా తరలిస్తారు

సిఎం రేవంత్‌పై ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త:** రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సిఎం తీరుపై ఎద్దేవా చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని

-మిగతా 2లో

# ఫార్మాలో రూ.9 వేల కోట్ల పెట్టుబడులు

### ఔషధ ఉత్పత్తి కేంద్రం నెలకొల్పనున్న దిగ్గజ కంపెనీ ఎలీ లిల్లీ



### పెట్టుబడులకు చిరునామా తెలంగాణ

ప్రపంచంలోనే పెట్టుబడులకు చిరునామాగా తెలంగాణ మారిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విస్తరణలో భాగంగా ఎలీ లిల్లీ అండ్ కంపెనీ భారీ పెట్టుబడులకు ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. "పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు మా ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తుంది. 1961లో ఐడీపీఎల్ స్థాపించినప్పటి నుంచే హైదరాబాద్ దిగ్గజ ఫార్మా కంపెనీలకు కేంద్రంగా మారింది. ప్రస్తుతం 40% బల్క్ డ్రగ్స్ ఇక్కడే ఉత్పత్తవుతున్నాయి. కొవిడ్ వ్యాక్సిన్లనూ ఇక్కడే తయారు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించేలా ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుంది. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. అక్కడ కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తాం" -సీఎం

మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. "లిల్లీ విస్తరణ తెలంగాణ పరిశ్రమల శక్తిమంతమైన ప్రగతికి సంకేతం. రాష్ట్రంలోని ప్రతిభావంతులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తెలంగాణ సాధించిన పురోగతి కారణంగా.. ప్రపంచస్థాయి సంస్థలు పెట్టుబడులకు ఇక్కడికొస్తున్నాయి" అని వివరించారు.

2లో

దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో స్థాపన

ఇక్కడి నుంచే ప్రపంచ స్థాయి ఔషధాల తయారీ, సేవల విస్తరణ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కంపెనీ ప్రతినిధుల కీలక చర్చలు

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

### హైదరాబాద్ పాతబస్తీ విద్యార్థి దుర్మరణం

**హైదరాబాద్,అక్టోబర్6 నీలగిరివార్త:** అమెరికా లో హైదరాబాద్‌కు చెందిన మరో వ్యక్తి మృతి చెందారు. మూడు రోజుల క్రితం డల్లాస్‌లో దుండ గుడి కాల్పుల్లో మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్ మరణించిన విషయం తెలిసిందే. తాజాగా చికాగోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చంచల గూడకు చెందిన షెరాజ్ మెహతాబ్ మొహమ్మద్ (25) చనిపోయారు. ఆదివారం ఇల్లినాయిస్ ఈవెన్‌స్టన్ వద్ద జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మరణించినట్లు తెలుస్తున్నది. విషయం తెలుసు కున్న అతని కుటుంబం శోకసంద్రంలో మునిగిపో యింది. ఉన్నత అవకాశాల కోసం తమ కుమారు డు అమెరికాకు వెళ్లి చనిపోయాడంటూ షెరాజ్ తండ్రి అల్తాఫ్ మొహమ్మద్ కన్నీటిపర్యంతమ య్యారు. మృతదేహాన్ని ఇక్కడికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. చంద్ర శేఖర్ చనిపోయాడన్న వార్త తెలిసి 48 గంటలు గడువకముందే అమెరికాలో మరో హైదరాబాదీ మృతిచెందడం గమనార్హం. కోటి ఆశలతో ఉన్నత చదువులు చదివేందుకు అమెరికా వెళ్లిన హైదరా బాద్ విద్యార్థి విగతజీవిగా మారాడు. తమ కుటుం బంలో వెలుగు నింపుతాడనుకున్న కుమారుడి

-మిగతా 2లో



## సుప్రీం కోర్టులో అనూహ్య ఘటన

### చీఫ్ జస్టిస్‌పై న్యాయవాది దాడికి యత్నం

**న్యూఢిల్లీ, నీలగిరివార్త:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవా య్‌పై దాడి చేసేందుకు ఓ న్యాయవాది యత్నిం చాడు. ఈ ఊహించని పరిణామంతో అక్కడున్న వారంతా కలవరపాటుకు గురయ్యారు. సుప్రీం కోర్టులో కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేందుకు యత్నిం చాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. ఈ ఘటనపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు.

## సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

### బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ కొట్టివేత

### హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం

### సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, చెన్నూరి అన్వేషి(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని

-మిగతా 2లో

## మోగిన బీహార్ ఎన్నికల నగారా

రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ

నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు

నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు

90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు

ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు

షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

2లో




## నవంబర్ 11న జూబ్లీహిల్స్ పోలింగ్

ఈ నెల 13న ఎన్నికల నోటిఫికేషన్

21 వరకు నామినేషన్ల గడువు

24వ తేదీ వరకు ఉపసంహారణ

నవంబర్ 14న కౌంటింగ్

అదేరోజు ఫలితం ప్రకటన

**న్యూఢిల్లీ, చెన్నూరి అన్వేషి(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అనంతరం నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేస్తున్నట్లు పేర్కొంది. బీహార్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ తదితర రాష్ట్రాల్లో పలు అసెంబ్లీ ఉప ఎన్నికలను నిర్వహించనున్నారు. ఈనెల 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల

-మిగతా 2లో

## వరుసగా రెండోరోజూ ట్రాఫిక్ జామ్

-మొదటి పేజీ తరువాయి

నగర బాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ప్లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేసారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చింతల కుంట నుంచి కొత్తపేట వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. చింతలకుంట పైవంతెనపై ట్రావెల్స్ బస్సులు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌జామ్ కారణంగా కార్యాలయాలకు వెళ్లే ఉద్యో గులు ఇబ్బందులు పడ్డారు. దసరా పండుగ సెలవులు ముగియడంతో ప్రజలు హైదరాబాద్ తిరిగి చేరుకుంటున్నారు. దీంతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎంతకూ వాహనాలు కదలక పోవ డంతో జనం మెట్రో రైలును ఆశ్రయించారు. దీంతో ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణి కులు కిక్కిరిసిపోయారు. ఈ నేపథ్యంలో మెట్రో సిబ్బంది ప్రయాణికులను క్యూ పద్ధతిలో పంపిస్తున్నారు. జిల్లాల నుంచి వచ్చిన వారితోపాటు ఆఫీసులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లేవారు పెద్ద సంఖ్యలో ఉండటంతో కిలోమీటర్ మేర క్యూలైన్‌లో నిల్చున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. క్యూలైన్ నుంచి ప్లాట్‌ఫారం వద్దకు చేరేందుకు సుమారు రెండు గంటల సమయం పడుతున్నది. మరోవైపు చౌటుప్పల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నల్లగొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు వాహనాలు నిలిచి పోయాయి. దసరా సెలవుల తర్వాత ప్రయాణి కులు నగరబాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

-మొదటి పేజీ తరువాయి

మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపో యింది. హైదరాబాద్‌లో బీడీఎస్ చదివి ఎండీఎస్ చదివేందుకు అమెరికా వెళ్లిన మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్(27) డాలస్‌లో దుండగుడి కాల్పుల్లో మరణించాడు. ఫుల్‌టైమ్ జాబ్ కోసం వెతుక్కుంటూనే డాలస్‌లోని గ్యాస్ ఫిలింగ్ స్టేషన్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు. ఈ నేపథ్యం లో గురువారం రాత్రి విధుల్లో ఉన్న సమయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి(నల్లజాతీయుడు) అకస్మాత్తుగా వచ్చి, కాల్పులు జరిపినట్టు తెలిసిందని చంద్రశేఖర్ తల్లిదండ్రులు చెప్తున్నారు. దీంతో తమ కుమారుడు అక్కడికక్కడే మృతి చెందాడని యూఎస్ అధికారులు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఘటనపై అమెరికాలోని తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసి, దర్యాప్తు వేగవంతం చేయాలని కోరినట్టు చెప్పారు. పెద్ద చదువులు చదువుకొని గొప్పగా తిరిగి వస్తారనుకున్న తమ కుమారులు విగతజీవులుగా మారడంతో ఇరు కుటుంబాలు కన్నీరుమున్నీరయ్యాయి.

## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు... కటింగ్ మాస్టర్

### నేడు అభ్యర్థిని ఖరారు చేసేందుకు నేతల భేటీ

-మొదటి పేజీ తరువాయి

విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే రేవంత్ పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్.. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరంకి నీళ్లు ఎలా తీసుకువెళుతున్నాడని ప్రశ్నించారు. కేసీఆర్ చెమటోడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళుతున్నారా? అని మండిపడ్డారు. తలకిందులుగా తపస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ఇక ప్రజలు నమ్మరు అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు హరీష్ రావు సవాల్ విసిరారు. వడ్లకో నీతి, గోధుమలకో నీతా అని అడిగే దమ్ముందా? బీజేపీ ఎంపీలకు అని అడిగారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని.. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు, పూరా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చు. ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుంది. సీఎం రేవంత్ కేరళ, కర్ణాటక, ఢిల్లీ తిరగడానికి సరిపోతుంది. రాష్ట్రంలో ఆర్‌ఆర్ టాక్స్ నడుస్తుంది. పోలీసులు మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే పింక్ బుక్కులో రాసుకుంటాం. మా ప్రభుత్వం వచ్చాక ఆ పోలీసుల పని పడతాం. కేసీఆర్ వచ్చాకే మార్కెట్ కమిటీల్లో బీసీలకు అవకాశం ఇచ్చాం' అని హరీష్ రావు చెప్పారు. 'సంగారెడ్డి జిల్లాలో లక్షా 20 ఎకరాల సాగు కోసం సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు తెచ్చాడు కేసీఆర్. త్వరలో సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అని జనాలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రామిసరి నోట్, బాండ్ పేపర్లకు విలువ లేకుండా చేసింది. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక కొత్త పింఛన్లు ఇవ్వలేదు కానీ 2 లక్షల పింఛన్లు తీసేశారు. రెండు నెలల పించన్ ఎగ్గొట్టారు. కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి గ్రామంలో పంచాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓటు అడగటానికి వస్తే హామీలపై నిలదీయండి. కల్యాణ లక్ష్మి పథకంలో 8 లక్షల తులాల బంగారం కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. రేవంత్ ఎన్నికల ముందు రజిని కాంత్ తర్వాత గజిని కాంత్ లా అయ్యాడు. ఫ్యూచర్ సిటీలో రోడ్లు, మూసి సుందరికరణ కోసం నిధులు ఉంటాయి. ప్రజలకు ఇచ్చే పథకాల కోసం మాత్రం నిధులు ఉండవు. కేసీఆర్ 33 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే రేవంత్ 19 వేల కోట్ల రూపాయలే రుణమాఫీ చేశారు. రైతులకు యూరియా సరఫరా చేయలేని దద్దమ్మ, చేతగాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ గెలవడం పక్కా' అని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## రాయదుర్గంలో ఎకరా రూ.177 కోట్లు

-మొదటి పేజీ తరువాయి

15ఎ2లో 7.67 ఎకరాలున్నాయి. ఒక్కో ఎకరానికి ప్రారంభ ధరనే రూ.101 కోట్లుగా నిర్ణయించారు. సోమవారం ఈ-వేలం విధానంలో 15ఎ2లోని 7.67 ఎకరాల భూమి హాట్‌కేకులా అమ్ముడుపోయింది. ఒక్కో ఎకరాకు రూ.177 కోట్లు పెట్టి 'ఎంఎస్ఎన్' సంస్థ కొనుగోలు చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1,357.59 కోట్ల ఆదాయం లభించింది. మరో 11 ఎకరాలకు జరిగిన ఈ-వేలంలో ఎకరాకు రూ.141.5 కోట్ల చొప్పున మొత్తం భూమిని 'ప్రెస్టేజ్ రియారిటీ' సంస్థ దక్కించుకుంది. ఈ భూవేలం ద్వారా రూ.1,5,56.5 కోట్ల ఆదాయం వచ్చింది. మొత్తంగా 18.67 ఎకరాల ద్వారా స్టాంపుడ్యూటీ, రిజిస్ట్రేషన్‌లతో కలుపుకొని ప్రభుత్వానికి రూ.3,135 కోట్ల ఆదాయం వస్తుందని టీజీఐఐసీ పేర్కొంది. ఇది ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ద్వారా జరిగిన భూవేలాల్లోనే అత్యధిక ధర అని టీజీఐఐసీ తెలిపింది. ఈ భూమి హైటెక్ సిటీ- గచ్చిబౌలి ప్రాంతాల మధ్య ఉండడం.. మియాపూర్ మెట్రో, ఔటర్ రింగ్ రోడ్, అంతర్జాతీయ విమానాశ్రయానికి సులభంగా రాకపోకలు కొనసాగించేలా ఉండడం.. ఐటీ, ఐటీఈఎస్, కమర్షియల్, లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్, రిటైల్, ఎడ్యుకేషన్, రెసిడెన్షియల్, హాస్పిటాలిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ తదితర అభివృద్ధి సంస్థలకు అనుకూల ప్రదేశంగా గుర్తింపు పొందడంతో పెట్టుబడిదారులు భారీ ధరను చెల్లించడానికి ఆసక్తి చూపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నిర్వహించిన భూవేలంలో.. 2017లో రాయదుర్గంలో 2.84 ఎకరాలకు గాను ఎకరా రూ.42.59 కోట్లు పలకగా.. 2022లో కోకాపేట నియోపోలీస్ వేలంలో 3.60 ఎకరాల్లో ఎకరాకు రూ.100.75 కోట్లు గరిష్ఠ ధర పలికి అప్పట్లో రికార్డు సృష్టించింది. తాజాగా రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో రికార్డు స్థాయిలో ఎకరాకు రూ.177 కోట్లు.. అంటే దాదాపు 75% అధికంగా వృద్ధి సాధించినట్లు టీజీఐఐసీ ఎండీ శశాంక తెలిపారు. 'తెలంగాణ రైజింగ్-2047' దిశగా బలమైన అడుగు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో రాష్ట్రం పారదర్శక, వ్యాపారానుకూల, వృద్ధి ప్రాధాన్య గల వాతావరణాన్ని నిర్మిస్తోంది. పెట్టుబడిదారులు, డెవలపర్లు హైదరాబాద్ భవిష్యత్తుపై చూపుతున్న నమ్మకానికి ఇది నిదర్శనం. జేఎల్ఎల్ ఇండియా.. ఎంఎస్‌టీసీ సంస్థల భాగస్వామ్యంతో పారదర్శకంగా ఈ వేలాన్ని నిర్వహించాం" అని శశాంక చెప్పారు.

### చింతల్‌లో చ.గ. రూ. 1.14 లక్షలు

కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌లో నివాస భూములు రికార్డు స్థాయి ధరలు పలికాయి. సోమవారం నిర్వహించిన బహిరంగ వేలంలో చదరపు గజం రూ.1.14 లక్షలు పలికింది. 513 చ.గజాల విస్తీర్ణంలోని హెచ్ఐజీ ఓపెన్ ప్లాట్‌కు ఆఫ్‌సెట్ ప్రైస్ చ.గ. రూ.80 వేలు నిర్ణయించగా.. రూ.1.14 లక్షలకు కొనుగోలు చేశారు. హెచ్ఐజీలోనే మరో ప్లాట్‌ను చదరపు గజానికి రూ.లక్ష చొప్పున కొన్నారు. సోమవారం మొత్తం 18 ఓపెన్ ప్లాట్లు, 4 ఫ్లాట్లకు బహిరంగ వేలం వేయగా హౌసింగ్ బోర్డుకు రూ.44.24 కోట్ల మేర ఆదాయం వచ్చినట్లు వైస్ ఛైర్మన్ వీపీ గౌతం తెలిపారు. 27 మంది బిడ్డర్లు పాల్గొన్న వేలంలో చదరపు గజానికి సగటున రూ.91,947 ధర దక్కింది.

## సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట



-మొదటి పేజీ తరువాయి

ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసిందివసంది. దీంతో బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభు త్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. అంతేగాకుండా బీసీ రిజర్వేష న్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ని విచారించడానికి నిరాక రించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. వీరు సీనియర్ న్యాయవాదులతో ఆదివారం నుంచి మంతనాలు జరిపారు. ప్రభుత్వ వాదనలను గట్టిగా వినిపించాలని కోరారు. దీంతో ఇక ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకు దాదాపుగా మార్గం సుగమమయ్యిందని భావిస్తున్నారు.

## ఫార్మాలో రూ.9వేల కోట్ల పెట్టుబడులు



**హైదరాబాద్,అక్టోబర్6 (నీలగిరివార్త):** ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ 'ఎలీ లిల్లీ'..తెలంగాణలో సుమారు రూ.9 వేల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది. దేశంలోనే మొదటిసారిగా తమ మాన్యుఫాక్చరింగ్ హబ్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో ఎలీ లిల్లీ అండ్ కంపెనీ ప్రపంచ స్థాయి ఔషధాల తయారీ, సేవల విస్తరణను ఇక్కడి నుంచే నిర్వహించనుంది. హైదరాబాద్‌లోని 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్'లో ఎలీ లిల్లీ అండ్ కంపెనీ ప్రతినిధులు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఎలీ లిల్లీ అండ్ కంపెనీ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టకర్, సంస్థ కార్పొరేట్ ఎఫైర్స్ వైస్ ప్రెసిడెంట్ శిల్పాగుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ చర్చల అనంతరం ఎలీ లిల్లీ అండ్ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. దేశంలోనే అధునాతన తయారీ యూనిట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు ఎలీ లిల్లీ సంస్థ ప్రకటించింది. సంస్థ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్ మాట్లాడుతూ.. "ఔషధ తయారీ, సరఫరా సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రపంచ వ్యాప్తంగా మేము భారీగా పెట్టుబడులు పెడుతున్నాం. భారతదేశంలో నమ్మకమైన భాగస్వాములతో కలిసి పనిచేయడం ద్వారా రోగుల్లో మెరుగైన జీవన మార్పును తీసుకువచ్చే ఔషధాలను అందించగలుగుతాం. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫ్యాక్చరింగ్ క్వాలిటీ హబ్ మాకు అత్యంత కీలకమైంది. ఇక్కడి నుంచే దేశంలోని ఎలీ లిల్లీ కాంట్రాక్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ నెట్‌వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందిస్తుంది. కొత్త హబ్ ఏర్పాటుతో తెలంగాణతో పాటు.. దేశంలోని ఫార్మారంగంలో ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. త్వరలో కెమిస్టులు, ఎనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్‌మెంట్ నిపుణులు, ఇంజినీర్ల నియామకాలు చేపట్టనున్నాం" అని తెలిపారు.

## మోగిన బీహార్ ఎన్నికల నగారా

**రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ**
- నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు
- నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు
- 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు
- ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు
- షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బిహార్ లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్‌లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే ప్రక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్ల జాబితాలో సవరణలకు ఇంకా అవకాశం ఉందని కూడా సీఈసీ తెలిపింది. నామినేషన్లకు 10 రోజుల ముందు కూడా.. ఓటరు జాబితాలో మార్పులు చేసుకోవచ్చని సూచించింది. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని,ఈసారి ఎన్నికల ప్రక్రియ మరింత సులభతరం చేస్తున్నామని సీఈసీ వెల్లడించింది. బిహార్ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందని సీఈసీ స్పష్టం చేసింది. బీహార్ మొదటి విడత ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 10న వస్తుంది. నామినేషన్ల దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 17. నామినేషన్ ఉపసంహరణ గడువు అక్టోబర్ 20తో ముగుస్తుంది. నవంబర్ 6 తేదీన మొదటి విడత ఎన్నికలు జరుగుతాయి. ఇక, రెండో విడత ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 13న విడుదల చేస్తారు. నామినేషన్ల దరఖాస్తుకు అక్టోబర్ 20 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 23 వరకూ అవకాశం ఉంటుంది. తుది దశ ఎన్నికల పోలింగ్ నవంబర్ 11న జరుగుతుంది. నవంబర్14న కౌంటింగ్ చేపట్టి అదేరోజు ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తారు. వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి దగ్గరే ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎలాంటి ఫిర్యాదుకైనా 1950 నెంబర్‌కు ఫోన్ చేసే అవకాశం ఉంటుందని, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. బిహార్ ఎన్నికల నుంచి కొత్తగా 17 సంస్కరణలు తీసుకొస్తున్నామని కూడా చెప్పింది. ఈ సంస్కరణలను భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా అమలుచేస్తామంది. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 14 లక్షల మంది కొత్త ఓటర్లని సీఈసీ చెప్పింది. ఇక నుంచి ఇ÷ఎంలపై అభ్యర్థుల కలర్ ఫొటోలు ఉంటాయని ఎన్నికల సంథం తెలిపింది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో జేడీయూ, భాజపా కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి.. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధమూ ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయేతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.




## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు చూపుడు వేలు

### పంచాయతీ ఎన్నికలకు మధ్య వేలుపై సిరాచుక్క.. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం




**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఓటర్లకు సిరాచుక్కను ఏయే వేళ్లపై వేయాలో రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకుగాను ఎడమచేతి చూపుడు వేలుపై.. పంచాయతీ ఎన్నికల్లో ఎడమచేతి మధ్య వేలుపై సిరాచుక్క వేయాలని సూచించింది. ఇప్పటికే ప్రకటించిన ఎన్నికల షెడ్యూలు ప్రకారం రాష్ట్రంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను రెండు దశల్లో.. ఈ నెల 23, 27 తేదీలలో, సర్పంచులు, వార్డు సభ్యుల ఎన్నికలు మూడు దశల్లో... ఈ నెల 31, వచ్చే నెల 4, 8 తేదీల్లో జరుగుతాయని ఎన్నికల సంఘం వెల్లడించిన విషయం విదితమే.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బిజెపి కసరత్తు

### నేడు అభ్యర్థిని ఖరారు చేసేందుకు నేతల భేటీ

**హైదరాబాద్,అక్టోబర్,:నీలగిరివార్త:** భాజపా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ మంగళవారం సమావేశం కానుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని ఈ సమావేశంలో ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నియోజవర్గం నుంచి సమాచారం సేకరించారు. ముగ్గురు పేర్లతో కూడిన జాబితాను అధిష్ఠానానికి పంపించనుంది. బుధవారం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రేసులో జూటూరు కీర్తిరెడ్డి, వీరపనేని పద్మ, లంకల దీపక్ రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేసి మూడో స్థానానికే పరిమితమయ్యారు. ప్రస్తుతం భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయనకు ఉప ఎన్నిక టికెట్ దక్కుతుందా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆయనకు టికెట్ ఇవ్వని పక్షంలో జూటూరు కీర్తి రెడ్డికి టికెట్ దక్కే అవకాశముందని సమాచారం. కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సన్నిహితంగా ఉన్న లంకల దీపక్ రెడ్డి, జూటూరు కీర్తిరెడ్డిలో ఒకరు జూబ్లీహిల్స్ ఉపపోరులో నిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు గత పార్లమెంట్ ఎన్నికల్లో ఓవైసీపై పోటీ చేసి ఓడిపోయిన మాధవి కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇకపోతే అభ్యర్థి ఎంపికతో పాటు, గెలిపించుకోవడం బిజెపికి ముఖ్యంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రాంచంద్రరావుకు సవాల్‌గా మారనుంది. త్రీమెన్ కమిటీ తీసుకునే నిర్ణయం ఆధారంగా ఎంపిక జరుగనుంది.

## ...జూబ్లీహిల్స్ పోలింగ్




-మొదటి పేజీ తరువాయి

కానుంది. నామినేషన్లకు ఈనెల 21 వరకు గడువు విధించనున్నట్లు సమాచారం. అలాగే స్వీకరించిన నామినేషన్లను 22వ తేదీన పరిశీలన చేయనున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. బీహార్‌తో పాటే నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. నోటిఫికేషన్ విడుదల: అక్టోబర్ 13, నామినేషన్లకు తుది గడువు: అక్టోబర్ 21, నామినేషన్ల పరిశీలన: అక్టోబర్ 22, నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబర్ 24 పోలింగ్ తేదీ: నవంబర్ 11, ఓట్ల లెక్కింపు : నవంబర్ 14న ఉంటుంది.

# భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల సన్నాహాకా సమావేశం ఏర్పటు చేయడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ గారు విచ్చేసినారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎలుకదుర్తి మండల అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో 12 స్థానాలలో 12 స్థానాలు గెలవాలని ఎట్టి పరిస్థితుల్లో జడ్పీటీసీ స్థాన్నన్ని కైవసం చేసుకువాలని దాన్ని తగ్గట్టుగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం చేసే అభివృద్ధిని వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రతి ఇంటింటి ప్రచారం చేయవలసిందిగా మండల నాయకులకు కార్యకర్తలకు సూచించడం జరిగినది

అందరికీ ఇచ్చారు అవకాశం బీజేపీకి ఇవ్వండి అవకాశం అనే నినాదముతో ముందుకెళ్లాలని ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగిందంటే భారతీయ జనతా పార్టీతోనే జరిగిందని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను ప్రతి గడపగడపకు ప్రచారం చేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలను కోరడమైనది ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు కుడతడి చిరంజీవి.సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య. జనగాని కిష్టయ్య. తాజా మాజీ సర్పంచులు శక్తి కేంద్రం ఇంచార్జిలు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారికి ఆహ్వానాలు అందజేసిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం పార్టీ నాయకులు, ప్రజలు పలు ఆహ్వానాలు అందజేసి ముఖ్యతిథిగా హాజరువ్వాలని కోరారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ వాళ్ళ ఆహ్వానన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



# రెండు లక్షల విలువగల గంజాయి పట్టుకున్న ఎస్సై యుగంధర్ రెడ్డి

**నీలగిరి వార్త అక్టోబర్ 06 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్ది గారి రంజిత్ కుమార్**



వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో హైదరాబాద్ నుండి బెంగళూరుకు ఒక వ్యక్తి బస్సులో ఎస్సై గంజాయి తరలిస్తున్నారని పెబ్బేర్ యుగంధర్ రెడ్డి కీ సమాచారం రాగా వెంటనే ఆయన ఇట్టి విషయాన్ని పై అధికారులకు తెలియజేస్తూ సిబ్బందితో వెళ్లి పెబ్బేరు బస్టాండ్ లో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని పట్టుకొని పంచుల సమక్షంలో చూడగా అతని దగ్గర ఉన్న బ్యాగులో 4 కేజీల గంజాయి దొరికిందని ఆయన తెలియజేశారు.అట్టి గంజాయి అందాజ 200000/ రూపాయలు ఉంటుంది అని ఆయన తెలియజేశారు.గంజాయి సప్లై చేసే నిందితుడు మల్లేష్ ప్రబు %ూ/ా% మల్లేష్,వయసు 25 సంవత్సరాలు %=/ా% బెంగళూరు,కర్ణాటక అని చెప్పి అతడు మరియు అతని స్నేహితుడైన దిలీప్ కాళీ ఇద్దరు కలిసి మోహన్ మరియు అర్జున అనే వ్యక్తుల దగ్గర ఒరిస్సా లో గంజాయిని కొని వారు బెంగళూరు తీసుకువెళ్లి కస్టమర్లకు ఎక్కువ రేటుకు అమ్ముకునే వాళ్లము అని చెప్పి దిలీప్ కాళీ మధ్యలోనే దిగి పని ఉందని వెళ్లిపోయాడు అని తెలిపాడు అట్టి గంజాయి ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది అని ఆయన తెలియజేశారు.



# రాజన్న సన్నిధిలో అంతర్జాతీయ హాకీ ప్లేయర్ సౌందర్య

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దక్షిణ కాశీగా ప్రసిద్ధించిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం నిజామాబాద్ జిల్లా అంతర్జాతీయ హాకీ ప్లేయర్ యేండాల సౌందర్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ క్రీడాకారిణి సౌందర్య మాట్లాడుతూ.10 సంవత్సరాల తర్వాత గర్భగుడిలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇండియన్ రైల్వేలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. దర్శనం చాలా బాగా జరిగిందని, స్వామి వారి దర్శన భాగ్యం కల్పించిన ఆలయ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.








# ఆగమవుతున్న అన్నదాతలు

**నేలకొరిగిన పలు రైతుల వరి పంట పొలాలు గోడున విలపించిన రైతులు**

**ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం అందించాలి**

**టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్**

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం దండేపల్లి బావుపేట్ పలు గ్రామంలో వాతావరణ పరిస్థితులు ఎడతెరిపిలేని వర్షాలు అన్నదాతను ఆగమాగం చేస్తున్నాయి భారీ వర్షానికి నేలకొరిగిన ఇరువురి రైతుల వరి పంట పొలాలు పూర్తిగా నేలకొరిగిందని విషయం తెలుసుకున్న సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు హాజరయ్యారు. ఆదివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను సందర్శించి రైతులను పరామర్శించారు హింగే భాస్కర్ మాట్లాడుతూ, సుమారుగా 1000 ఎకరాల పంట పొలాలు చేతికందే సమయానికి నేలమట్టం కావడం రైతులు ఒక్కసారిగా లబోదిబో అని పంట నష్టం వాటిలిందని గోడున విలపించారు వర్షం కారణంగా పంటలు తీవ్రంగా నష్టపోయాయని ఈ నష్టానికి రైతులకు ప్రభుత్వం ఒక్కో ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రైతులు ఇప్పటికే అప్పుల భారంతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో బ్యాంకులు రైతులపై ఉన్న పాత రుణాలను రుణమాఫీ చేయాలని కొత్త రుణాలు తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వం రైతుల కోసం పంట బీమా పథకాన్ని ఏర్పాటు చేయాలని పంట బీమా ద్వారా అతివృష్టి అనావృష్టి వంటి సహజ విపత్తుల వల్ల సంభవించే నష్టాలను తగ్గించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని రైతు రక్షణ సమితి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నష్టపోయిన రైతులు హింగే రవీందర్, ఎర్రబెల్లి లింగారావు, సాతూరి శ్రీపతిరావు, సాతూరి ప్రహల్లా రావు, పులింటి రాములు, హింగే రమేష్, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, బిట్ల రాజు, గడల




సమ్మయ్య, ఎండి రియాజ్, బచ్చు సంపత్ రావు, మేకల రాజ కొమురయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ లో టీఏజేఎఫ్ సంఘం విలీనం

**-జర్నలిస్టుల సమస్యలపై పోరుకు ఏకమవుదాం**

**-ఐక్య కార్యాచరణతో ముందుకు సాగుదాం**

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల సాధన, జర్నలిజం విలువల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న ఏకైక జర్నలిస్టు యూనియన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్ లో తమ సంఘాన్ని విలీనం చేస్తున్నట్లుతెలంగాణ ఆల్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీఏజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రకటించింది. సోమవారం మీడియా సమావేశంలో టీఏజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.రఘురాం, ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ రాజేందర్, జాతీయ కన్వీనర్ కూసం సారంగపాణి తదితరులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 2020 లో ఏర్పడిన తమ సంఘం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో కమిటీలు ఏర్పడి జర్నలిస్టుల సమస్యలపై అధ్యయనం చేయడం జరిగిందని చెప్పారు. అయితే ఇటీవల కాలంలో జర్నలిస్టు సంఘాలు అనేకం పుట్టుకురావడం, కొన్ని యూనియన్ లు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులను విస్మరించడం వల్ల ప్రభుత్వాలు కూడా జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నాయని, అందుకే రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టుల యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఒక్కటే జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తుదని గ్రహించి తాము తమ టీఏజేఎఫ్ సంఘాన్ని ఆ యూనియన్ లో విలీనం చేసి బలం చేకూర్చాలని నిర్ణయించామని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య నేతృత్వంలో సోమవారం తమ సంఘాన్ని టీడబ్ల్యూజేఎఫ్ లో విలీనం చేస్తూ తాము ఆ యూనియన్ లో చేరుతున్నామని ప్రకటించారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న తమ సంఘం సభ్యులంతా టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతారని వారు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని వారు ధ్వజమెత్తారు. తామంతా ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిజం విలువల పరిరక్షణ, వృత్తి ప్రమాణాల పెంపుదలతో పాటు జర్నలిస్టుల సమస్యలపై కలిసి పోరాడతామని వారన్నారు. ఇదిలా ఉండగా అనంతరం జరిగిన ఫెడరేషన్ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, టీఏజేఎఫ్ సంఘం తమ టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ లో విలీనం కావడం మంచి పరిణామమని అన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న టీఏజేఎఫ్ రాష్ట్ర నాయకులను ఆయన అభినందిస్తూ...వారికి టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యత్వం ఇచ్చి యూనియన్ లోకి



ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులు తీరని అన్యాయానికి, అవమానాలకు గురయ్యారని, గత ప్రభుత్వాలు తీరని అన్యాయం చేశాయని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్ష, సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఐక్య కార్యాచరణతో ఆందోళన జరుగుతుందని,దీనికి జర్నలిస్టులంతా ఏకమై కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ చేరిన టీఏజేఎఫ్ నాయకులు శ్రీనాథరావు, షేక్ అహ్మద్, క్రాంతికుమార్ తదితరులకు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్, బండి విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకటస్వామి, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం. గోపాల్, సీనియర్ జర్నలిస్టు నాంపల్లి శ్రీనివాస్,సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ను మర్యాద పూర్వకంగా కలిసిన టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ బృందం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ బృందం.. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి కలెక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ తరపున జిల్లా అధ్యక్షులు పోడేటి అశోక్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు,ఈర్ల సురేందర్,జోగుల కుమారస్వామి,జాతీయ కౌన్సిల్ సభ్యులు అనంతుల రమేష్,జిల్లా ఉప అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,కొమ్ము రాజు,సంయుక్త కార్యదర్శి గవినోళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి,నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ కుంటమల్ల అరవింద్,దోనాల రమేష్, తోకల శ్రీనివాస్ రెడ్డి,రౌతు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సన్నాహక సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హైదరాబాద్ ప్రజా భవన్లో ఆదివారం టీ పీ సీ సీ చైర్మన్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక సన్నాహక సమావేశంలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. రాబోయే ఉప ఎన్నికను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, గెలుపే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తమ అమూల్యమైన సూచనలతో మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, స్థానిక కార్పొరేటర్లు ముఖ్య నాయకులు పాల్గొని, ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# రాష్ట్రాలను మింగేస్తున్న ఉచిత పథకాలు !

ఉచిత పథకాలు, నగదు బదిలీలు రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..తమ చేతికి ఎముక లేదన్నట్లుగా పాలకులు వ్యవహరిస్తున్నారు. తాజాగా ఎపిలో ఆటోడ్రైవర్లకుచేయూత కింద ఒక్కొక్కరికి 15వేలు జమ చేస్తున్నారు. డ్రైవర్లకు 15వేల పథకం ప్రారంభంలో ఓ మహిళా డ్రైవర్ తమ ఇంట్లో ఎన్ని ఉచిత పథకాలు అందుతున్నాయో తెలిపారు. ఒక ఇంట్లో ఉన్న వారందరికీ ఇలా నగదు అందితే రాష్ట్రం దివాళా తీయకుండా ఉంటుందా? దీనన్ని ఎలా సమర్థించుకుంటారు. జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ పథకాలను సమీక్షించాలని కోరుకోవడం లేదా? ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాలు దివాళా దిశగా పయనిస్తున్నాయి. ఒకవైపు ఉచిత పథకాలు, మరోవైపు రాజకీయ నాయకుల ఖర్చులతో రాష్ట్రాలు కుదేలవుతున్నా..ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. ఉమ్మడి ఎపి విడిపోయాక కెసిఆర్, జగన్‌ల కారణంగా ఇప్పుడు దాదాపు రెండు రాష్ట్రాలు సుమారు 15 లక్షల కోట్ల అప్పుల్లో మకూరుకుపోయాయి. వీటికి వడ్డీలకు డబ్బులు కట్టలేకపోతున్నారు. నెలనెలా వేలకోట్లు వడ్డీలకే చెల్లిస్తున్నారు. డ్రైవర్లుకు 15వేలు, మహిళలందికీ ఉచిత బస్సులు, దరఖాస్తు చేసుకున్న ప్రజలందరికీ రేషన్ కార్డులు, కిలో రూపాయికి సన్న బియ్యం పథకాలు, ఆరోగ్యశ్రీలు, ఉచిత విద్యుత్, రైతుభరోసాలు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇక ఎంపిలు, ఎమ్మెల్యేలకు లక్షల్లో జీతాలు, రెండు పెన్షన్లు, రకరకాల ఖర్చులు, హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల్లో నేతల పర్యటనలు.. ఇవన్నీకలసి తడిసి మోపెడు అవుతున్నాయి. దారిద్య్ర రేఖకు ఎగువన ఉన్నవారు కూడా తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా చర్యలు లేవు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా శాస్త్రీయత పాటించడం లేదు. ఇందిరమ్మ ఇళ్లకోసం నిజమైన అర్హులు అన్నది పక్కకు పోయి నేతలు ఎంపిక చేసిన వారి పేర్లు ముందుకు వచ్చాయి. రాష్ట్రమంతటా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే రాష్ట్ర బ్జడెట్ కూడా సరిపోదు. అలాగని కొందరికి మాత్రమే ఇళ్లు కేటాయిస్తే మిగిలిన వారిలో అసంతృప్తి నెలకొంటుంది. అన్ని పథకాలనూ ఒకేసారి ప్రారంభించాలనుకుంటే ఫలితాలు ఇలాగే ఉంటాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలు తీసుకుంటున్నారు. చంద్రబాబు కూడా తొలినాళ్లలో ఉచిత పథకాలకు దూరంగా ఉండేవారు. కానీ అధికార యావతో ఆయన కూడా ఉచిత పథకాలనే ఆశ్రయిస్తున్నారు. అధికార మత్తులో పడ్డవారికి రాష్ట్ర బాగోగులు పట్టడం లేదు. అవినీతి విషయంలో కూడా ప్రభుత్వాలపై విమర్శలు మొదలయ్యాయి. కొంతమంది మంత్రులు అపరిమిత అధికారాలను అనుభవిస్తుండగా, ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని శాసనసభ్యులు వాపోతున్నారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తెలంగాణలో ఇంకా నిరుద్యోగులకు ఉద్యోగాల జాతర అన్నది ఇచ్చిన హామీ మేరకు కార్య రూపం దాల్చడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్నది సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఏంజరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. సమగ్రప్రణాళిక చేయకుండా కొన్ని కార్యక్రమాలను హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై విమర్శలు వస్తున్నాయి. పథకాలను విశ్లేషించడం లేదు. కేవలం కిలో రూపాయికే సన్నబియ్యం గురించి గొప్పలు చెబుతున్నారు. వడ్డీలు తగ్గించుకునే ప్రయత్నాలు అటు చంద్రబాబు, ఇటు రేవంత్ రెడ్డిలు చేయడం లేదు. ఉచిత పథకాలను గొప్పగా చెబుతున్నారు. పెన్షన్ల పంపిణీకి నెలనెలా చంద్రబాబు హెలికాప్టర్లు వేసుకని ఊరేగుతున్నారు. తెలంగాణలో దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేర లేదు. వరదలు వస్తే సకాలంలో ఆదుకోవడం లేదు. రోడ్లు గుంతలు పడిపోతే బాగు చేయడం లేదు. ఇటీవలి వరదల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కేంద్రంపై ఆధారపడడం తప్ప రాష్ట్రప్రభుత్వం పెద్దగా చేసిందేమీ లేదు. అందుకే రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు జరగలేదు. ఎపిలో పేదలకు ఇళ్ల విషయం లోనూ ఇదే జరుగుతోంది. అక్కడంతా అమరావతి, పోలవరం చుట్టూ చంద్రబాబు ప్రదక్షిణ చేస్తున్నారు. చీప్ లిక్కర్ కేసులో ఇప్పుడు సొంతపార్టీ నేతలే దొరకడంతో తెలుగుదేశం ఇరకాటంలో పడింది. గతంలో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు వారు అపరిమిత అధికార దర్పాన్ని ప్రదర్శించారు. అవినీతిని ప్రోత్సహించారు. అప్పులు చేసి రాష్ట్రాలను ఆర్థికంగా దివాళా తీయించారు. డబ్బులను పందేరం చేసి ఓట్లను కొనాలని చూశారు. అయినా ప్రజలు గెలిపించలేదు. ఇప్పుడు చంద్రబాబు, రేవంత్ అదే పనిచేస్తున్నారు. ఇలాంటి పథకాలను సమీక్షించాలి. ఆర్థికంగా దెబ్బతీస్తున్న పథకాలను అదుపులోకి తేవాలి. ఉచిత పథకాలను రద్దుచేయాలి. లేదా క్రమబద్ధీకరించాలి. ముఖ్యమంత్రులు ఇప్పటికైనా పరిస్థితులను మదింపు చేసుకొని తగు దిదిద్దుబాటు చర్యలు చేపట్టని పక్షంలో పరిస్థితి చేయి దాటిపోయినా ఆశ్చర్యపోవాల్సింది ఉండదు. తెలంగాణలో అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ కలలు కంటోంది. కానీ ఉచిత పథకాలు, ఆర్థిక దుబారాపై మాట్లాడడం లేదు. గతంలో సుప్రీం కోర్టు పలు సందర్భాల్లో ఉచిత పథకాలపై అనేక హెచ్చరికలు చేసింది. ఇది అనుసరించి సమీక్షించుకునే సమయంగా చూడాలి. లేకుంటే తెలుగు రాష్ట్రాలు మరింత దివాళా తీసి జీతాలు కాదుకదా దేనికీ డబ్బులు లేకుండా వడ్డలు కట్టుకుంటూ కూర్చునే దుస్థితి రాగలదు.

# వరుసగా రెండోరోజూ ట్రాఫిక్ జామ్

### హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఇక్కట్లు

### ఎల్‌బి నగర్ మెట్రో వద్ద కిలోమీటర్ వరకు ప్రయాణికుల క్యూ

**హైదరాబాద్,అక్టోబర్6 నీలగిరి వార్త ప్రతినిధి**

దసరా సెలవులకు వెల్లిన వారు తిరిగి రావడంతో వరుసగా రెండోరోజూ విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. నల్గొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పెద్దకాపర్తి, చిట్యాల వద్ద వంతెన నిర్మాణ పనుల వల్ల ఈ సమస్య ఏర్పడింది. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగర బాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ప్లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేసారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చింతలకుంట నుంచి కొత్తపేట వరకు భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. చింతలకుంట పైవంతెనపై ట్రావెల్స్ బస్సులు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌జామ్ కారణంగా కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు.

దసరా పండుగ సెలవులు ముగియడంతో ప్రజలు హైదరాబాద్ తిరిగి చేరుకుంటున్నారు. దీంతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎంతకూ వాహనాలు కదలక పోవడంతో జనం మెట్రో రైలును ఆశ్రయించారు. దీంతో ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. ఈ నేపథ్యంలో మెట్రో సిబ్బంది ప్రయాణికులను క్యూ పద్ధతిలో పంపిస్తున్నారు. జిల్లాల నుంచి వచ్చిన వారితోపాటు ఆఫీసులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లేవారు పెద్ద సంఖ్యలో ఉండటంతో కిలోమీటర్ మేర క్యూలైన్‌లో నిల్చున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. క్యూలైన్ నుంచి ప్లాట్‌ఫారం వద్దకు చేరేందుకు సుమారు రెండు గంటల సమయం పడుతున్నది. మరోవైపు చౌటుప్పల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నల్లగొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు వాహనాలు నిలిచిపోయాయి. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగరబాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ఎ÷–లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తున్నారు.

## నవంబర్ 11న జూబ్లీహిత్స్ ఉప ఎన్నిక 14న కౌంటింగ్..అదేరోజు ఫలితం ప్రకటన

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6నీలగిరి వార్త ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అనంతరం నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేస్తున్నట్లు పేర్కొంది. బీహార్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ తదితర రాష్ట్రాల్లో పలు అసెంబ్లీ ఉప ఎన్నికలను నిర్వహించనున్నారు. ఈనెల 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్లకు ఈనెల 21 వరకు గడువు విధించనున్నట్లు సమాచారం. అలాగే స్వీకరించిన నామినేషన్లను 22వ తేదీన పరిశీలన చేయనున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. బీహార్‌తో పాటే నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. నోటిఫికేషన్ విడుదల: అక్టోబర్ 13, నామినేషన్లకు తుది గడువు: అక్టోబర్ 21, నామినేషన్ల పరిశీలన: అక్టోబర్ 22, నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబర్ 24 పోలింగ్ తేదీ: నవంబర్ 11, ఓట్ల లెక్కింపు : నవంబర్ 14న ఉంటుంది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బిజెపి కసరత్తు

### నేడు అభ్యర్థిని ఖరారు చేసేందుకు నేతల భేటీ

**హైదరాబాద్,అక్టోబర్6 నీలగిరి వార్త ప్రతినిధి**

భాజపా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ మంగళవారం సమావేశం కానుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని ఈ సమావేశంలో ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నియోజవర్గం నుంచి సమాచారం సేకరించారు. ముగ్గురు పేర్లతో కూడిన జాబితాను అధిష్ఠానానికి పంపించనుంది. బుధవారం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రేసులో జూటూరు కీర్తిరెడ్డి, వీరపనేని పద్మ, లంకల దీపక్ రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేసి మూడో స్థానానికే పరిమితమయ్యారు. ప్రస్తుతం భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయనకు ఉప ఎన్నిక టికెట్ దక్కుతుందా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆయనకు టికెట్ ఇవ్వని పక్షంలో జూటూరు కీర్తి రెడ్డికి టికెట్ దక్కే అవకాశముందని సమాచారం. కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సన్నిహితంగా ఉన్న లంకల దీపక్ రెడ్డి, జూటూరు కీర్తిరెడ్డిలో ఒకరు జూబ్లీహిల్స్ ఉపపోరులో నిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు గత పార్లమెంట్ ఎన్నికల్లో ఓవైసీపై పోటీ చేసి ఓడిపోయిన మాధవి కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇకపోతే అభ్యర్థి ఎంపికతో పాటు, గెలిపించుకోవడం బిజెపికి ముఖ్యంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రాంచంద్రరావుకు సవాల్‌గా మారనుంది. త్రీమెన్ కమిటీ తీసుకునే నిర్ణయం ఆధారంగా ఎంపిక జరుగనుంది.

# మొయినాబాద్ చెర్రీవోక్స్ ఫాంహౌస్ కేసు

### ట్రాప్‌హౌజ్ పార్టీపై పోలీసుల ముమ్మర దర్యాప్తు

**వికారాబాద్,అక్టోబర్6 నీలగిరి వార్త ప్రతినిధి**

మొయినాబాద్ చెర్రీవోక్స్ ఫాంహౌస్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ట్రాప్ హౌస్ పార్టీలో ఆర్గనైజర్లు, డీజే ప్లేయర్లు సహా 65 మంది పాల్గొన్నట్లు గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సమాచారంతో 59 మంది యువతి, యువకులు పార్టీకి వచ్చారు. 22 మంది మైనర్లు ఈ పార్టీలో పాల్గొన్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. ఇషాన్ అనే యువకుడు పార్టీ నిర్వహించినట్లుగా గుర్తించారు. ఇషాన్ ఇటీవలే కెనడా నుంచి హైదరాబాద్‌కు వచ్చాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రాప్‌హౌస్ పేరిట పేజీ క్రియేట్ చేశాడు. అక్టోబర్ 4న చెర్రీవోక్స్ ఫాంహౌస్‌లో పార్టీ నిర్వహించాడు. ఒక్కరికైతే రూ.1,600, జంటగా వస్తే రూ.2,800గా ధర నిర్ణయించాడు. ఇన్‌స్టాలో ఇది చూసిన మైనర్లు పార్టీకి సిద్ధమయ్యారు. మత్తులో జోగుతున్న సమయంలో రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. పార్టీలో పాల్గొన్న వారికి నిర్వహించిన డ్రగ్ పరీక్షలో ఇద్దరు మైనర్లు గంజాయి తీసుకున్నట్టు నిర్ధరణ అయింది. ఆరుగురు నిర్వాహకులను, 6 విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని మొయినాబాద్ ఠాణాలో అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కురుపాం ఘటన ప్రభుత్వం నిర్లక్ష్యమే

### కూటమి ప్రభుత్వమే ఇందుకు బాధ్యత వహించాలి

### ఒక్కో కుటుంబాలకు 50 లక్షల పరిహారం చెల్లించాలి

### పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్

**విజయవాడ,అక్టోబర్6 నీలగిరి వార్త ప్రతినిధి**

కురుపాం గిరిజన గురుకులంలో కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించిన ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. పాలనా వైఫల్యంతో ముక్కు పచ్చలారని బిడ్డలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 128 మంది గిరిజన బిడ్డలు ఆస్పత్రుల పాలయ్యారంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. చనిపోయిన బిడ్డల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ?గిరిజన బిడ్డలు ఏం తింటున్నారో చూసే పర్యవేక్షణ ఈ ప్రభుత్వానికి అసలే లేదని విమర్శించారు. సంక్షేమ బడుల్లో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కూడా లభించడం లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డల కడుపునకు బుక్కెడు అన్నం పెట్టడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి గిరిజన బిడ్డల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.అత్యవసర వార్డుల్లో చికిత్స పొందుతున్న బిడ్డలకు మెరుగైన వైద్యం అందేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ ఘటన మరోచోట పునరావృతం కాకుండా ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరుపాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని రోగాలపై నెట్టి తప్పుకుందామని చూస్తే ఊరుకునేది లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డలపై కూటమి ప్రభుత్వానికి అంత చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. అవి వసతి గృహాలు కాదని.. సమస్యలకు లోగిళ్లని విమర్శించారు. ?గురుకులాల పేరు చెబితేనే బిడ్డలు వణుకుతున్నారంటే అక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని షర్మిల విమర్శించారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

### హైదరాబాద్ పాతబస్తీ విద్యార్థి దుర్మరణం

**హైదరాబాద్,అక్టోబర్6 నీలగిరి వార్త ప్రతినిధి**

అమెరికాలో హైదరాబాద్‌కు చెందిన మరో వ్యక్తి మృతిచెందారు. మూడు రోజుల క్రితం డల్లాస్‌లో దుండగుడి కాల్పుల్లో మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్ మరణించిన విషయం తెలిసిందే. తాజాగా చికాగోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చంచల్‌గూడకు చెందిన షెరాజ్ మెహతాబ్ మొహమ్మద్ (25) చనిపోయారు. ఆదివారం ఇల్లినాయిస్ ఈవెన్‌స్టన్ వద్ద జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మరణించినట్లు తెలుస్తున్నది. విషయం తెలుసుకున్న అతని కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఉన్నత అవకాశాల కోసం తమ కుమారుడు అమెరికాకు వెళ్లి చనిపోయాడంటూ షెరాజ్ తండ్రి అల్తాఫ్ మొహమ్మద్ కన్నీటిపర్యంతమయ్యారు. మృతదేహాన్ని ఇక్కడికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. చంద్రశేఖర్ చనిపోయాడన్న వార్త తెలిసి 48 గంటలు గడువకముందే అమెరికాలో మరో హైదరాబాదీ మృతిచెందడం గమనార్హం. కోటి ఆశలతో ఉన్నత చదువులు చదివేందుకు అమెరికా వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి విగతజీవిగా మారాడు. తమ కుటుంబంలో వెలుగు నింపుతాడనుకున్న కుమారుడి మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. హైదరాబాద్‌లో బీడీఎస్ చదివి ఎండీఎస్ చదివేందుకు అమెరికా వెళ్లిన మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్(27) డాలస్‌లో దుండగుడి కాల్పుల్లో మరణించాడు. ఫుల్‌టైమ్ జాబ్ కోసం వెతుక్కుంటూనే డాలస్‌లోని గ్యాస్ ఫిలింగ్ స్టేషన్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి విధుల్లో ఉన్న సమయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి(నల్లజాతీయుడు) అకస్మాత్తుగా వచ్చి, కాల్పులు జరిపినట్టు తెలిసిందని చంద్రశేఖర్ తల్లిదండ్రులు చెప్తున్నారు. దీంతో తమ కుమారుడు అక్కడికక్కడే మృతి చెందాడని యూఎస్ అధికారులు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఘటనపై అమెరికాలోని తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసి, దర్యాప్తు వేగవంతం చేయాలని కోరినట్టు చెప్పారు. పెద్ద చదువులు చదువుకొని గొప్పగా తిరిగి వస్తారనుకున్న తమ కుమారులు విగతజీవులుగా మారడంతో ఇరు కుటుంబాలు కన్నీరుమున్నీరయ్యాయి.

# వైద్యశాస్త్రంలో విశేష కృషి

### ముగ్గురికి నోబెల్ బహుమతి ప్రకటన

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6నీలగిరి వార్త ప్రతినిధి**

వైద్యశాస్త్రంలో విశేష కృషి చేసినందుకుగాను మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకగుచీలకు ఈ ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం 2025 వరించింది. రోగనిరోధక వ్యవస్థకు సంబంధించిన పరిశోధనలకు గుర్తింపుగా ఈ ముగ్గురికీ అవార్డు దక్కింది. స్వీడన్‌లోని స్టాక్‌హోంలో నోబెల్ బృందం ఈ ప్రకటన చేసింది. మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్ అమెరికాకు చెందినవారు కాగా సకగుచీ జపాన్‌కు చెందిన పరిశోధకుడు. వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగనుంది. శరీరంలో శక్తిమంతమైన రోగనిరోధక వ్యవస్థకు నియంత్రణ తప్పనిసరి. లేకపోతే.. సొంత అవయవాలపై దాడి చేసే అవకాశం ఉంది. దీన్ని నిరోధించే 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'కు సంబంధించిన ఆవిష్కరణలకుగానూ ఈ ముగ్గురికి నోబెల్ లభించింది. రోగనిరోధక కణాలు సొంత శరీరంపై దాడి చేయకుండా అడ్డుకునే 'రెగ్యులేటరీ టీ సెల్స్'ను వీరు గుర్తించారు. రోగనిరోధక వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, అందరికీ ఆటోఇమ్యూన్ వ్యాధులు ఎందుకు రావో అర్థం చేసుకునేందుకు వారి ఆవిష్కరణలు దోహదపడతాయని నోబెల్ కమిటీ ఛైర్మన్ ఓలె కాంపే తెలిపారు.

## సుప్రీం తీర్పుతో కాంగ్రెస్ తొలి విజయం

### జనగామ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి

**జనగామ,అక్టోబర్6నీలగిరి వార్త ప్రతినిధి**

బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేయడాన్ని జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి స్వాగతించారు. ఇది స్థానిక ఎన్నికల్లో రేవంత్ సర్కార్ సాధించిన తొలి విజయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలు అయిన పిటీషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. సోమవారం విచారణలో భాగంగా పిటిషన్ ను కొట్టివేసింది న్యాయస్థానం. ఈ కేసు హైకోర్టులో విచారణ జరుగుతుందని.. అక్కడే తేల్చుకోవాలని స్పష్టం చేసింది సుప్రీంకోర్టు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు నిర్ణయంపై స్పందించారు ఆయన స్పందించారు. కోటాపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ప్రతాపరెడ్డి అన్నారు. 42శాతం బిసి కోటాపై ప్రభుత్వ కట్టుబడి ఉన్నదని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు తీసుకొచ్చి జీవో కూడా ఇచ్చిందని అన్నారు. బీసీ కోటాపై అన్ని ఆలోచించే ప్రభుత్వం సజావుగా నిర్ణయం తీసుకుందని అన్నారు. అయితే కొందరు కావాలనే కోర్టులకు వెళుతున్నారని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల భాగస్వామ్యంతోనే బీసీ కోటా సాధ్యమని సిఎం రేవంత్ ఎప్పుడో అన్నారని గుర్తు చేశారు. కోటాపై వ్యతిరేక పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. బీసీలకు 42 శాతం కోటా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. సుప్రీం కోర్ట్ తీర్పు శుభ పరిణామని.. 42 శాతం బిసి రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టు లో వేసిన కేసును కోర్టు కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బిసి లకు రిజర్వేషన్లు ఇచ్చే విశయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తుందని అన్నారు.ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లు బిసి రిజర్వేషన్లు అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు, మోసపూరిత వాగ్దానాలకు నిదర్శనమే ఈ బాకీ కార్డ్ బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )**

**కుత్బుల్లాపూర్:**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను నయవంచనకు గురిచేస్తూ గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ప్రజల్లో అవగాహన కల్పిస్తూ చేపట్టిన "బాకీ కార్డు" ఉద్యమంలో భాగంగా సోమవారం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , బిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంటరీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై "బాకీ కార్డు" ఆవశ్యకతను పార్టీ శ్రేణులకు వివరించారు. అనంతరం "బాకీ కార్డు"లను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, పార్లమెంటరీ ఇంచార్జ్ లు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆచరణకు సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేస్తూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో పూర్తి చేస్తామన్న ఆరు గ్యారంటీలను 700 రోజులైనా పూర్తి చేయకుండా మోసం చేసిన విధానాన్ని ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి, పాలన చేతకాక, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించలేక బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను కట్టనీకే డబ్బులు లేవని, మాటిమాటికి బిఆర్ఎస్ పార్టీపై అప్పుల నెపాన్ని నెట్టివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఫోర్త్ సిటీకి రోడ్లు వేయడానికి, మూసీ సుందరీకరణ కు రేవంత్ సర్కార్ కి డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయని, ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు.



అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలోని ఒక్కొక్క మహిళకు మహాలక్ష్మి పథకం ద్వారా 55 వేల రూపాయల బాకీ, వృద్ధులకు వృద్ధాప్య పింఛన్ల ద్వారా 44 వేల రూపాయల బాకీ, కళ్యాణ లక్ష్మి తులం బంగారం బాకీ, రైతు బంధు ద్వారా 76 వేల రూపాయల బాకీ, నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు బాకీ, రాష్ట్రంలోని యువతులకు స్కూటీల బాకీ ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మనకు ఉన్న బాకీలను ప్రజలకు వివరించి వారిని చైతన్యం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనలోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు విసుగు చెందారని, తెలంగాణ రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష అని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడగొట్టేందుకు తెలంగాణ ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు . కాబట్టి రానున్న రోజుల్లో అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ వారి పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని, ఈ బాకీ కార్డు ఉద్యమం ప్రతి ఇంటికి చేర్చాల్సిన బాధ్యత నాయకులు, ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, మాజీ చైర్మన్లు, మాజీ డిప్యూటీ మేయర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# "అహ్మద్‌గూడ 2బీహెచ్‌కే గృహ కాలనీలో ఆర్‌డబ్ల్యూఏ అక్రమ ఛార్జీలు

## పేద లబ్ధిదారుల ఆవేదన, కలెక్టర్‌కు ఫిర్యాదు"

**మల్కాజ్గిరి నీలగిరి ప్రతినిధి**

అహ్మద్‌గూడ 2బీహెచ్‌కే గృహ కాలనీలో నివసించే తక్కువ ఆదాయ లబ్ధిదారులు, ప్రభుత్వ సబ్సిడీ పథకం కింద కేటాయించిన గృహాలలో ఉంటున్నారు. ఈ పథకం పేదలకు చవకైన గృహాలు అందించడం లక్ష్యంగా కలిగి ఉంది. అయినప్పటికీ, కాలనీలోని నివాస సంక్షేమ సంఘం (ఆర్‌డబ్ల్యూఏ) అన్యాయంగా అదనపు నిర్వహణ, వినియోగ ఛార్జీలు విధిస్తూ లబ్ధిదారుల జీవితాలను కష్టాల్లోకి నెట్టివేస్తోంది. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా, అక్టోబర్ 06, 2025న మెడ్చల్ జిల్లా కలెక్టర్‌కు లబ్ధిదారులు ప్రాతినిధ్యం సమర్పించి, ఆర్‌డబ్ల్యూఏను తక్షణం రద్దు చేయాలని లేదా పునర్వ్యవస్థీకరించాలని, అదనపు ఛార్జీలను రద్దు చేయాలని కోరారు.ఆర్‌డబ్ల్యూఏ నియమావళిలో, లిఫ్టులు, నీటి సరఫరా, విద్యుత్, సాధారణ లైటింగ్ వంటి సౌకర్యాల కోసం నెలవారీ ఛార్జీలు వసూలు చేయాలని పేర్కొన్నారు. అయితే, గృహ కేటాయింపు సమయంలో ఈ పెరుగుతున్న ఛార్జీల గురించి లబ్ధిదారులకు సమాచారం ఇవ్వలేదు లేదా అంగీకారం తీసుకోలేదు. నియమావళిలో షాపుల ఆదాయం ద్వారా ఖర్చులు భరించాలని చెప్పినప్పటికీ, లబ్ధిదారులపై అదనపు భారం మోపుతున్నారు. అంతేకాక, కేబుల్ టీవీ, ఇంటర్నెట్ వంటి సేవలను తప్పనిసరిగా వినియోగించాలని, వాటి ఖర్చులు చెల్లించాలని ఆదేశిస్తున్నారు. వివాదాలు, డిఫాల్ట్‌లపై కోర్టు చర్యలు తీసుకుంటామని బెదిరిస్తూ లబ్ధిదారుల బలహీన స్థితిని దుర్వినియోగం చేస్తున్నారు.ఈ నియమాలు సహకార సంఘాల చట్టంలోని సమానత్వ సూత్రాలను, జిల్లా అధికారుల అధీక్షణ పాత్రను ఉల్లంఘిస్తున్నాయి. పారదర్శక లెక్కలు లేకుండా, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లేకుండా ఛార్జీలు విధించడం శోషణకు దారితీస్తోంది. పేదరికం, స్లమ్ పరిస్థితుల నుండి బయటపడేందుకు ఈ గృహాలను పొందిన లబ్ధిదారులు, ఇప్పుడు ఆర్థిక భారంతో మళ్లీ కష్టాల్లో పడుతున్నారు.లబ్ధిదారులు కలెక్టర్‌ను కలిసి, తక్షణ చర్యలు తీసుకోవాలని, సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సామాజిక న్యాయ సమస్యపై వెలుగు చూపేందుకు, పేదల హక్కుల కోసం పోరాటానికి మద్దతు ఇవ్వాలని మీడియాను కోరుతున్నారు.



# అక్రమ నిర్మాణాలను తొలగించాలి

## - ప్రగతి నగర్ వైకుంఠదామని అభివృద్ధి చేయాలి

**సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలాభిందెల శ్రీనివాస్**

**బుద్ధాభవన్లోని హైడ్రా ప్రజావానిలో అడిషనల్ కమిషనర్ కి సి పి ఐ పిర్యాదు**

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

అక్రమ నిర్మాణాలను తొలగించాలి, ప్రగతి నగర్ వైకుంఠదామని అభివృద్ధి చేయాలనీ సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలాభిందెల శ్రీనివాస్ అధ్వర్యంలో బుద్ధాభవన్లోని హైడ్రా ప్రజావానిలో అడిషనల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలాభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండలంలో కబ్జాదారులు వెయ్యిల కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలలను ఇష్టరాజ్యాంగ కబ్జాచేస్తుంటే రెవిన్యూ, మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారు.అని అన్నారు. సంతోష్ నాయక్ అనే వ్యక్తి నిజాంపేట్ సర్వే నెంబర్ 191లో 59జిఓ కింద రిజిస్ట్రేషన్ చేసుకుంది కాకుండా దాదాపు 200గజాలు కబ్జా చేసి పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణం చేస్తుండు అని ఎన్ని సార్లు పిర్యాదు చేసిన రెవిన్యూ, మున్సిపల్ అధికారులకు చీమ కూటినట్లు కూడా కాలేదు పైగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను కలెక్టర్ కి ఇచ్చే రిపోర్టులో సంతోష్ నాయక్ బిల్డింగ్ పూర్తిగా తొలగిచ్చినట్లు ఇచ్చాడు అంటే అధికారుల పనితీరు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. ఇక్కడ బిల్డింగ్ అట్లే వుంటుంది. కానీ ఆర్.ఐ కూల్చినట్లు రిపోర్టు కలెక్టర్ కి పంపిస్తాడు అంటే కలెక్టర్ పిడ్లుకు రాదు మనం ఎలా రాస్తే అదే ఫైనల్ అనే భ్రమలో కొంతమంది అధికారులు వున్నారు అని ఆరోపించారు. కానీ గతంలో ఎర్ర కుంటలో మాజీ కమిషనర్ ఏమైదో, గతంలో నిజాంపేట్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీదేవి ఏమైందో గుర్తు పెట్టుకోవలని వారు గుర్తుచేశారు. అలాగే నిజాంపేట్ ఇందిరమ్మ ఇల్లు ఫేస్ -3 బ్లాక్ -21,22 వెనక జరుగుతున్న ప్రభుత్వ స్థలం ఆక్రమించి చేస్తున్న అక్రమ నిర్మాణం దసరా పండుగ ముందు ఆగింది. పండగ సందర్భంగా ఇప్పుడు మళ్ళీ కొనసాగుతుంది. అని గుర్తు చేశారు. అలాగే అక్రమ షెడ్లు ఎక్కడ పడితే అక్కడ ప్రగతి నగర్ జగన్ స్టూడియో దగ్గర కూడా చేస్తున్నారు అని పిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ బొజ్జ సరితగారికి చీమ కూటినట్లు కూడా ఐయితలేదు. కొద్దిగా దానిపై దృష్టి పెట్టి పరిశీలించాలని వారు గుర్తు చేశారు. ఒక వైపు ప్రభుత్వ భూమి కబ్జా అవుతుంటే సాధారణ ప్రజలు మరణించిన తరువాత వారి అంతక్రియలు చేయడానికి గత కొంత కాలంగా ఉపయోగిస్తున్న ప్రాంతాని కూడా కబ్జా చేస్తే స్థానిక నాయకులు తప్ప, ఒక అధికారి ప్రభుత్వ, ప్రతిపక్ష నాయకులు అటి సమస్యను పరిస్కారం చేయకపోవడం అంటే ఓటు రాజకీయలు తప్ప ప్రజాసమస్యలతో సంబంధం లేదు అని నిర్దారణ అవుతుంది అని అన్నారు. కనుక పై సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు డిమైండు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పొన్నికంటి దాస్తగిరి తదితరులు పాల్గొన్నారు.




# బి. టి రోడ్డు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎల్. జి విస్టాస్ లో బి. టి రోడ్డు పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమస్యపై స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా రోడ్డు కొరకు రూ.40,00,000 లక్షల రూపాయలు మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైర ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్ , జిల్లా లేబర్ సెల్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి, ఎక్స్ వార్డు మెంబెర్ కావాలి గోపాల్ ముదిరాజ్, ఎక్స్ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, జైబెరి గోపాల్ రెడ్డి, అంజి ముదిరాజ్, నాగరాజు యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి కాలనీ అధ్యక్షులు అధ్యక్షులు భాగ్యరెడ్డి, రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సంతోష్ రెడ్డి, వెంకట్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు



# ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికల శిక్షణ కార్యక్రమం

**- ప్రతి ఉద్యోగి ఎన్నికల శిక్షణ పొంది ఉండాలి**

**- ఎన్నికలు ప్రజాస్వామ్య విధంగా నిర్వహించడంలో పిఓలు,ఏపీఓల పాత్ర ముఖ్యం - సుబ్రహ్మణ్యం వనపర్తి ఆర్డీఓ**

**నీలగిరి వార్త అక్టోబర్ 06 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్దగొల్ల రంజిత్ కుమార్**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో ఎంపీడీవో రోజా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని వనపర్తి ఆర్డీఓ సుబ్రహ్మణ్యం సందర్శించి పీవో మరియు ఏపీఓలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలను ప్రజాస్వామ్య విధంగా,సజావుగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడంలో పిఓలు ఏపీఓల పాత్ర ముఖ్యమని,కావున ప్రతి ఒక్కరూ శిక్షణ కార్యక్రమంలో అన్ని అంశాలను తెలుసుకొని ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎమ్మార్వో మురళీధర్ గౌడ్ మండల విద్యాధికారి ఎస్ జయరాములు,మాస్టర్ ట్రైనర్లు కే చంద్రశేఖర్ రెడ్డి,బి రవికుమార్,డి చిన్న రాములు,ఎల్ల స్వామి,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు మరియు వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నారు.



# మైనారిటీ అధ్యక్షులు సర్దార్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

## - ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హమీ మేరకు ఈరోజు బోరబండ డివిజన్లోని ఎస్.ఆర్.టి నగర్ లో గల బిఆర్ఎస్ పార్టీ బోరబండ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు, దివంగత నేత సర్దార్ కుటుంబాన్ని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , బిఆర్ఎస్ ఎల్పీ విప్, బోరబండ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ %౦% ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంటరీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పరామర్శించి ఇంటి నిర్మాణంలో భాగంగా మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... బోరబండ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడిన సర్దార్ ఇంటి నిర్మాణం చేపడుతుంటే కాంగ్రెస్ నాయకులు సర్దార్ ఎదుగుదలను చూసి ఓర్వలేక కక్షపూరితంగా వ్యవహరించి ఇంటి నిర్మాణాన్ని కూల్చివేయించడంతో తీవ్ర మనోవేదనకు గురైన సర్దార్ ఆత్మహత్యకు పాల్పడ్డారని, సర్దార్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శంబిపూర్ రాజు కలిసి శుభాకాంక్షలు తెలిపిన ని జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

విజయదశమి పర్వదినం సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ శంబీపూర్ రాజు ని జిహెచ్ఎంసి కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ , కొలుకుల జగన్ , మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి , జిహెచ్ఎంసి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ , పోలే శ్రీకాంత్ , రుద్ర అశోక్ మరియు విజయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి విజయదశమి శు భాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విజయదశమి పర్వదినం చెడు పై మంచి గెలుపుకు ప్రతీకగా నిలుస్తుందని, జిల్లా ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న శంబీపూర్ రాజు గారి నాయకత్వం బిఆర్ఎస్ పార్టీకి బలాన్ని అందిస్తోందని అభిప్రాయపడ్డారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, ఆయన మార్గదర్శకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు గారు కూడా అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, పార్టీ కార్యకర్తలతో కలిసి మరింత బలంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శంభీపూర్ క్రిష్ణ కి అభినందనల వెల్లువ

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ కి పుట్టినరోజు పర్వదిన సందర్భంగా పలువురుశాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి మల్లారెడ్డి , మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద మాధవరం కృష్ణ రావు లక్ష్మారెడ్డి మర్రి రాజశేఖర్ రెడ్డి , మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో మూడవ రోజు వాకర్స్ తో అవగాహన

దేవరకొండ నీలగిరి వార్త

ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వాకర్స్ కు అవగాహన కార్యక్రమాన్ని మూడవ రోజు సోమవారం చందంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు యోగ ధ్యానం నడకపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి మాట్లాడుతూ మూడవ రోజు ధ్యానం యోగ తోపాటు వాకర్స్ ను కలిసి అవగాహన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీల కుమారపు మల్లయ్య, ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు ,జెడ్ సి వనం శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయుడు శేఖర్, ఉపాధ్యాయులు గోవిందు కొండయ్య మధు,లయన్స్ డిసి గాజుల రాజేష్ ,పాస్ట్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్, నారాయణ సింగ్, శ్రీనివాసులు, చిలుకూరి కాశీనాథ్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాకర్స్ జగదీశ్వర్, పూర్ణయ్య, మల్లయ్య, అంజయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య,గిరి, పాండు, తదితరులు పాల్గొన్నారు.




## దేవరకొండ ఆర్టీసీ డిపోలో 89 ఏళ్లు వార్షిక సంబరాలు

### 89 ఏళ్లుగా ప్రయాణికులకు మెరుగైన సేవలు

### కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేసిన డిపో మేనేజర్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపో 89 సంవత్సరాలు పూర్తి చేసుకుని సోమవారం 90వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేవరకొండ ఆర్టీసీ డిపో 1936 అక్టోబర్ 6న నిజాం స్టేట్ సర్కార్ ఉన్నప్పుడు ఏర్పడిన రెండవ డిపో అని అన్నారు. అప్పటినుంచి దేవరకొండ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నేడు 90వ వసంతంలోకి అడుగుపెట్టడం సంతోషకరమని అన్నారు. ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది సమిష్టి కృషితో దేవరకొండ డిపో ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందిస్తూ.. రీజియన్ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు సాధించినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా ఈ దసరా పండుగ సందర్భంగా ఆక్యుపెన్సీ రేషియోలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. ఈ ఘనత సాధించినందుకు డిపో ఉద్యోగులకు కార్మికులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చరిత్రకారుడు యూనూస్ ఫర్హాన్ డిపో ఏర్పాటుకు సంబంధించిన పాత ఫోటోలను సేకరించి డిపో అధికారుల సమక్షంలో ప్రదర్శించారు. డిపో అధికారులు యూనూస్ ఫర్హాన్ ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు మాట్లాడుతూ.. దేవరకొండ చరిత్రలోనే ఒక వారసత్వ సంపదగా, సజీవ సాక్ష్యంగా దేవరకొండ ఆర్టీసీ డిపో నిలుస్తుందని అన్నారు. ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో వారసత్వ సంపాదన కాపాడుకుంటూ.. డిపోను అన్ని రంగాలలో ముందు ఉంచాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏం. ఎఫ్ వెలుగు కృష్ణయ్య, టి.ఐ దీపలాల్ ,వెల్ఫేర్ బోర్డు మెంబర్లు పాపరాజు, సమద్ మరియు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో మీల్స్ అండ్ వీల్స్ అల్పాహారం పంపిణీ

### 200 మందికి మీల్స్ అండ్ వీల్స్ అల్పాహారం పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ వద్ద 200 మందికి ఇన్ పేషంట్ ఔట్ పేషెంట్లకు మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రెసిడెంట్ ఈడెం రాములు యాదమ్మల కుమారుడు చంద్రశేఖర్, కోడలు దివ్య ల కుమార్తె చిరంజీవి ప్రణిక నాలుగవ జన్మదిన పురస్కరించుకొని సోమవారం మీల్స్ అండ్ వీల్స్ అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని ఆసుపత్రికి వచ్చే వారికి అల్పాహారం అందించి చిన్నారుల జన్మదినాలను జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఇడంరాములు యాదమ్మ, ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి ,కోశాధికారి చిలుకూరి వెంకటేశ్వర్లు, జెడ్ సి వనం శ్రీనివాసులు ,డాక్టర్ పి జె సామ్సన్, చేరిపల్లి యల్లయ్య, చిలువేరు కాశీనాథ్, తదితరులు పాల్గొన్నారు.




## గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ, నల్గొండ జిల్లా దేవరకొండలోని అయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఘన విజయాన్ని సాధించింది. ఈ అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు తమ ప్రతిభ, క్రమశిక్షణ, మరియు కష్టపాటుతో ప్రపంచ రికార్డు సృష్టించి భారతదేశానికి గౌరవం తీసుకువచ్చారు.ఈ గిన్నిస్ ప్రోగ్రామ్ వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాస్టర్ బాల మురుగన్ సమన్వయంతో చెన్నైలోని ఎస్ ఐ వి ఈ టి కాలేజీ లో జరిగింది. ఈ వేడుకకు గిన్నిస్ అధికార ప్రతినిధి శ్రీ రిషి నాథ్ ముఖ్య అతిథిగా హాజరై, ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు డైరెక్టర్ మాస్టర్ టీ. చైతన్య కి గిన్నిస్ మెడల్ సర్టిఫికేట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏకేఎస్ వినోద్ సర్వాగి (డిస్ట్రిక్ట్ గవర్నర్ 2025%-%2026) మరియు ఎన్.ఎస్. సరవణన్ (ఇమిడియేట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్) ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు.మాస్టర్ టీ. చైతన్య శిక్షణలో విద్యార్థులు పున్న శ్రీజన్ ,మాకం అఖిల్,తుటిక జయ ,సాయి కార్తిక్,తమ అంకితభావం, క్రమశిక్షణ మరియు నిరంతర శ్రమతో ఈ గిన్నిస్ రికార్డు సాధించారు.వారి తల్లిదండ్రులు పున్న కిరణ్ కుమార్ పున్న నాగ భవాని ,తుటిక కుమార్ , తుటిక సిరి ,మాకం రాజు, మాకం జ్యోతి, తమ పిల్లలు ప్రపంచ రికార్డు సాధించినందుకు ఆనందం వ్యక్తపరిచి, మాస్టర్ చైతన్య కి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ విజయంతో అయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా గౌరవనీయ స్థానం సంపాదించింది. ఈ ఘనత ద్వారా అనేకమంది విద్యార్థులు ప్రేరణ పొందుతున్నారు.మాస్టర్ టీ. చైతన్య కి మరియు గిన్నిస్ రికార్డు సాధించిన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలుఇది దేవరకొండకు, అలాగే భారతదేశానికి గర్వకారణమైన ఘనత.




## అత్యున్నత న్యాయస్థానం ప్రధానన్యాయమూర్తి పై దాడి చేసిన వ్యక్తిపై తక్షణమే కఠినచర్యలుతీసుకోవాలి

### తెలంగాణరాష్ట్ర బహుజన స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న

మునగాల ప్రతినిధి నీలగిరివార్త:

అక్టోబర్ 06




మునగాల:సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి బీ ఆర్ గవాయ్ దాడికి యత్నించిన వ్యక్తి వ్యక్తిపై కఠినచర్యలుతీసుకోవాలని బహుజన స్టూడెంట్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఓ కేసు విచారణ సందర్భంగా వాదనలు వినిపిస్తున్న ఓ లాయర్ ఏకంగా చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి చేసేందుకు యత్నించాడు. తన షూను తీసి సీజేపై విసిరేందుకు చూడగా.. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, తోటి లాయర్లు అప్రమత్తమై అడ్డుకున్నారు. దేశన్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న బీఆర్ గవాయ్‌పై జరిగినదాడి దేశ ప్రజలను కలచివేసింది. ఈఘటనను పలు పార్టీల నేతలు, ప్రముఖులు ఖండించాలనిచెప్పారు.మనదేశ న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న గౌరవనీయులపై దాడి చేసి భయపెట్టే ఈ నీచమైన ప్రయత్నాన్ని ఖండించడానికి మాటలు సరిపోవుఅన్నారు. మనదేశ చరిత్రలో ఒక చీకటి రోజు. ఇలాంటి పిరికిపంద దాడులతో తాను వెనక్కి తగ్గబోనని ధైర్యంగా ప్రకటించిన మన అజేయమైన భారత ప్రధానన్యాయమూర్తి బీ. ఆర్. గవాయ్, మా స్టూడెంట్ మద్దతు ఎప్పుడు ఉంటుందని తుందని తెలిపారు.

## ఫసల్ భీమా అమలు చేయనందున రైతులకు నష్టం

### జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు రాజ్ మోహన్ రెడ్డి

నీలగిరి వార్త ఎల్లారెడ్డి (ఆత్మకూర్)

రాష్ట్రం లో ఫసల్ భీమా పథకం అమలు చేయకపోవడంతోనే భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డి ఆరోపించారు. ఆయన సోమవారం నాగిరెడ్డిపేట లో విలేఖరులతో మాట్లాడుతూ మండలం లో ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలకు మాసంజీరా నది వరదల వల్ల మండలం లో వేలాది ఎకరాలు పంటలు మంజీర వరద నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. మండలం లో మంజీర పరివాహక గ్రామాల్లో వేలాది ఎకరాలు ముంపుకుగురై పంట నష్టపోయారని అన్నారు.ప్రభుత్వం ఫసల్ భీమా అమలు చేసి ఉంటే మండలంలో పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేదని పేర్కొన్నారు. వరదల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని ఆయన కోరారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించినా పంటలు నష్టపోయిన రైతులకు లాభం చేకూరలేదని ఆరోపించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను అన్ని స్తానాల్లో పోటీలో నిలబెట్టి, మెజార్టీ స్థానాలను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ ,జిల్లా కార్యవర్గ సభ్యుడు మ్యాకల హన్మండ్లు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు దేవిసింగ్, నాయకులు కిషన్, అనిల్ రెడ్డి, సిద్దు,సాయులు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి పై దాడిని తీవ్రంగా ఖండించిన కోదాడ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సోంపంగి అఖిల్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 06



మునగాల:సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి బీ ఆర్ గవాయ్ దాడికి యత్నించిన వ్యక్తి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోదాడ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సోంపంగి అఖిల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓ కేసు విచారణ సందర్భంగా వాదనలు వినిపిస్తున్న ఓ లాయర్ ఏకంగా చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి చేసేందుకు యత్నించాడు. తన షూను తీసి సీజేపై విసిరేందుకు చూడగా.. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, తోటి లాయర్లు అప్రమత్తమై అడ్డుకున్నారు.

దేశ న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి దేశ ప్రజలను కలచివేసింది. ఈ ఘటనను పలు పార్టీల నేతలు, ప్రముఖులు ఖండించాలని చెప్పారు. 'మన దేశ న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న గౌరవనీయులపై దాడి చేసి భయపెట్టే ఈ నీచమైన ప్రయత్నాన్ని ఖండించడానికి మాటలు సరిపోవు అన్నారు.ఇది మన దేశ చరిత్రలో ఒక చీకటి రోజు. ఇలాంటి పిరికిపంద దాడులతో తాను వెనక్కి తగ్గబోనని ధైర్యంగా ప్రకటించిన మన అజేయమైన భారత ప్రధాన న్యాయమూర్తి బీ. ఆర్. గవాయ్ మా స్టూడెంట్ మద్దతు ఎప్పుడు ఉంటుందని తుందని తెలిపారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్. పార్టీకి తిరుగులేదు

### బి.ఆర్.ఎస్. పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు బొమ్మ చిన్న వెంకన్న

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 06

మునగాల: ప్రభుత్వం అసమర్థతే మాకు బలం అని బి.ఆర్.ఎస్. గ్రామశాఖఅధ్యక్షుడు బొమ్మ చిన్న వెంకన్న అన్నారు.నరసింహాపురం గ్రామంలో రాబోయే ఎన్నికల్లో బి.ఆర్.ఎస్.విజయం ఖాయమని,తమపార్టీకి ప్రజల మద్దతు స్పష్టంగా ఉందని బి.ఆర్.ఎస్.గ్రామశాఖఅధ్యక్షుడు ధీమా వ్యక్తం చేశారు.స్థానికంగా సోమవారంకార్యకర్తల సమావేశంలో,ఆయన మాట్లాడుతూ,ప్రస్తుతఅధికార ప్రభుత్వం యొక్క అసమర్థ పాలన తమకు అతిపెద్ద కలిసి వచ్చే అవకాశంగా మారుతుందని అన్నారు.

"ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది.సంక్షేమ పథకాలు సక్రమంగా అమలుకావడంలేదు, పెండింగ్ బిల్లులు నిధులు విడుదల కాలేదు,స్థానిక అభివృద్ధి కుంటుపడింది దీని కారణంగా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ అసంతృప్తే రాబోయేఎన్నికల్లో బి.ఆర్.ఎస్.కు బ్రహ్మాస్త్రం కానుంది."అని తెలిపినారు ఈకార్యక్రమంలో బీ.ఆర్.ఎస్. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## వేములవాడ రెండవ బైపాస్ రోడ్ లో కొండచిలువ ప్రత్యక్షం

### సంఘటన స్థలానికి చేరుకున్న పట్టణ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ రాజు

### సంబంధిత అధికారులతో సంప్రదించి కొండ చిలువను పట్టుకొన్నారు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డు ధోబి ఘాట్ ఆహా హెూటల్ ప్రక్కన సోమవారం సాయంత్రం కొండచిలువ ప్రత్యక్షమైంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మూలవాగు నుండి కొండచిలువ రోడ్డు వైపు వస్తుండగా స్థానికులు గుర్తించినట్లు తెలిపారు. కొండచిలువ కనబడడంతో రోడ్డున వెళ్లే ప్రజలు వాహనదారులు పెద్ద ఎత్తున గూమిగూడారు. సంఘటన స్థలానికి పట్టణ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు చేరుకొని సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపి కొండ చిలువను పట్టుకొనే ప్రయత్నం చేశారు అక్కడ ఉన్న యువకుడు జగదీష్ ధైర్యం చేసి దానిని పట్టుకొని సంచి లో కట్టి వేసాడు అధికారులు దూరంగా దానిని వదిలేయాలని తెలిపారు దీనితో అక్కడి ప్రజలు ఊపిరి పీల్చుకొన్నారు సమయానికి వచ్చి ప్రజలకు ధైర్యం నింపిన ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ను అభినందించారు.

## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...కటింగ్ మాస్టర్

### సిఎం రేవంత్‌పై ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్ 6నీలగిరి వాం

రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సిఎం తీరుపై ఎద్దేవా చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే రేవంత్ పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్.. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరంకి నీళ్లు ఎలా తీసుకువెళ్తున్నాడని ప్రశ్నించారు. కేసీఆర్ చెమటోడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళ్తున్నారా? అని మండిపడ్డారు. తలకిందులుగా తపస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ఇక ప్రజలు నమ్మరు అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు హరీష్ రావు సవాల్ విసిరారు. వడ్లకో నీతి, గోధుమలకో నీతా అని అడిగే దమ్ముందా? బీజేపీ ఎంపీలకు అని అడిగారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని.. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు, పూరా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చు. ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుంది. సీఎం రేవంత్ కేరళ, కర్ణాటక, ఢిల్లీ తిరగడానికి సరిపోతుంది. రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తుంది.

# జాతీయ రహదారిపై ప్రైవేట్ బస్సు బోల్తా పలువురికి గాయాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారీ వర్షాల కారణంగా జిల్లాలోని పలు రోడ్లు ధంసమయ్యాయి. తూతూమంత్రంగా రోడ్లకు మరమ్మతులు చేయడంతో తిరిగి దెబ్బతింటున్నాయి. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

తాజాగా జాతీయ రహదారిపై వరద ధాటికి రోడ్డు కోతకు గురికాగా.. ఓ ప్రైవేట్ బస్సు బోల్తాపడింది. ఈ ఘటన సోమవారం కామారెడ్డి పట్టణ శివారులోని సిరిసిల్ల బైపాస్ రహదారిపై చోటుచేసుకుంది. స్థానికులు, బాధితుల కథనం ప్రకారం.. కామారెడ్డి పట్టణ శివారులోని సిరిసిల్ల బైపాస్ ఆవరణలో జాతీయ రహదారిపై అదుపు తప్పి ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. బస్సు బోల్తాపడిన చోట ఇటీవల వర్షాలకు రహదారి కోతకు గురైంది. దాంతో రోడ్డు పక్కన ఓ కుంటలో బస్సు బోల్తా పడింది. ఈ బస్సు నాగ్?పూర్ నుంచి హైదరాబాద్?కు వెళ్తోంది. ప్రమాదం సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జీజీహెచ్?కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# సనుగులలో ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ వినయ్ కోరారు. ఇక్కడ విద్యార్థులకు కొత్త ఆధార్ కార్డు నమోదు, తప్పుల సవరణ, అప్డేట్లు చేయడం జరుగుతుందని ప్రధానోపాధ్యా యుడు కటుకూరి ముఖేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# అధిక వర్షాల వలన దెబ్బతిన్న వాటి పునరుద్ధన కోసం చేపట్టిన పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో సంభవించిన అధిక వర్షాల వలన దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు , చెరువులు తదితర వాటి పునరుద్ధన కోసం మంజూరైన 10 కోట్ల రూపాయలతో చేపట్టిన పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ వంతెనలు, మరియు రోడ్ల పునరుద్ధరణ, ఇరిగేషన్ ప్రాజెక్టులు, చెరువుల మరమ్మత్తు పనులు, మున్సిపల్ ప్రాంతాల్లో రోడ్లు మరియు ఇతర వసతుల పునరుద్ధరణ కోసం పది కోట్ల రూపాయలతో 503 పనులు మంజూరు కాగా ఇప్పటివరకు 180 పనులు ప్రారంభించి ప్రగతిలో ఉన్నాయని, 123 పనులు టెండర్ స్థాయిలో ఉన్నాయని ప్రారంభమైన పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేసి మిగతా పనులను త్వరగా ప్రారంభించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే ఈనెల 8వ తేదీన కేంద్ర అధికారుల బృందం వరద నష్టం వివరాలను పరిశీలించేందుకు జిల్లాకు వస్తున్నందున జిల్లాలో అధిక వర్షాల వల్ల గలిగిన నష్టాన్ని కేంద్ర బృందానికి క్లుప్తంగా తెలియజేసేలా అధికారుల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింగారెడ్డి, ఆర్ అండ్ బి , ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ , మున్సిపల్ ,వ్యవసాయ తదితర శాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు.



# సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి పై మతోన్మాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం - సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



రాజ్యాంగ బద్ధమైన న్యాయవాద వృత్తిలో ఉన్న ఒకలాయర్ గౌరవ అత్యున్నత న్యాయ వ్యవస్థకు భంగం కలిగే విధంగా ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న సీజెఐ గవాయ్ పై చెప్పుతో దాడికి యత్నించడం సిగ్గుచేటని అతనిపై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.దేశంలో దర్మం పేరుతో అధర్మంగా దాడులు చెయ్యడం ఏమిటని అన్నారు. ఈ దేశంలో సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయ మూర్తికే రక్షణ లేదంటే అణగారిన వర్గాలపై వివక్ష, దాడులు ఎంత దారుణంగా జరుగుతున్నయో అర్థం అవుతుందని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఉన్మాదాన్ని నెత్తికెక్కించుకున్న మతోన్మాదులు దళితులపై అనేక రకాలుగా అఘాయిత్యాలు చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. రాజ్యాంగం అంబేద్కర్ చిల్లర ప్రజలను నెత్తికెక్కించుకున్నావని అంటూ ప్రధాన న్యాయమూర్తిని ఉద్దేశించి మాట్లాడటం చూస్తుంటే ఆ లాయర్ ఎంత ఉన్నాదిలా మారాడో తెలుస్తుందని అన్నారు. న్యాయవాద వృత్తికే కళంకం తెచ్చే విధంగా ప్రవర్తించిన అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ విషయం పై స్పందించాలనిప్రధానన్యాయ మూర్తిపై చెప్పు తో దాడికి పాల్పడినఆ లాయర్ ను న్యాయవాద వృత్తినుండి శాశ్వతంగా తొలగించాలని,దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్ట్ ప్రధానన్యాయ మూర్తిగారి పై దాడిచేయడం అంటే, దేశ న్యాయ వ్యవస్థ పై, ఈ దేశ రాజ్యాంగం పై దాడి చేసినట్లే అని అన్నారు.ఈ సంఘటన దేశంలోని షెడ్యూల్డ్ కులాల మనోబావాలను ఎంత గానో గాయ పరుస్తుంది అని అన్నారు. తక్షణమే బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సీనియర్ కోర్టు ఏపీపీ, ప్రత్యేక ఆహ్వానితులకు సన్మానం

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ సబ్ కోర్ట్ ఏపీపీ అవధూత రజనీకాంత్, బార్ అసోసియేషన్ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమింపబడ్డ కే. విద్యాసాగర్ రావు, లక్ష్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గోగికారి శ్రీనివాసలను బార్ అసోసియేషన్ హాల్లో సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించినట్లు బార్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కోర్ట్, జెసిజె కోర్టు ఏపీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, గుండ రవి, పిట్టల భూమేష్, కే విద్యాసాగర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, కటకం జనార్ధన్, పెంట రాజు, క్రాంతి కుమార్, రేగుల రాజ్ కుమార్, మనోహర్,అనిల్ ,మధు , శ్రీకాంత్, జెట్టి శేఖర్,జనార్దన్ ,మల్లేష్ , మహేష్ మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, అన్నపూర్ణ, బూర సరిత తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వృద్ధునికి ప్లేట్ లెట్స్ అందజేత

- సకాలంలో రక్తదానం చేసిన రక్తదాతలకు అభినందన
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం పరమల్ల గ్రామానికి చెందిన నారాయణ (68) కు అత్యవసరంగా ప్రభుత్వ వైద్యశాల కామారెడ్డి లో మూడు యూనిట్ల తెల్ల రక్త కణాలు అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో రక్తదాతలు రాకేశ్,మణికంఠ,జగదీశ్వర చారి ల సహకారంతో తెల్ల రక్తకణాలను కాలంలో అందజేయడం జరిగిందని అన్నారు.ఒక వ్యక్తి చేసే రక్తదానంతో ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చు అని ఒక యూనిట్ రక్తం నుండి ప్లాస్మా,తెల్ల రక్త కణాలు ఎర్ర రక్త కణాలను వేరు చేయడం జరుగుతుందని అన్నారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించుకొని ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావాలని రక్తదానం చేసిన రక్త దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.




# బీసీల రిజర్వేషన్ల అడ్డుకై సుప్రీం కోర్టు తిరస్కరించడంతో ప్రభుత్వంకు బీసీలకు ఎన్నికల ఆశావాహులకు భారీ ఊరట

బీసీల హక్కుల సాధనకై చేయు పోరాటంలో హైకోర్టు తీర్పు అనుకూలంగా వస్తుందని ఆశిస్తున్నాం

పాలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం

ఉమ్మడి కరీంనగర్ ఉత్తర తెలంగాణ..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన ఇంటింటా కుటుంబ కులగణన సర్వేలో బీసీ జనాభా 56.33 శాతం ఉన్నట్లుగా తేలిన దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,గతంలో ఉన్న సుప్రీం కోర్టు విధించిన పరిమితిని పెంచి ప్రత్యేక జీవో 9 జారీ చేసి స్థానిక చేయాలని కోరుతూ కొంతమంది బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకులు హైకోర్టులో సుప్రీం కోర్టులో కేసు సుప్రీం కోర్టులో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్ నేడు సుప్రీం కోర్టు న్యాయ మూర్తులు తిరస్కరించడంతో ఇటు ప్రభుత్వం,అటు బీసీ వర్గాలు,ఎన్నికల్లో పోటీచేయు ఆశావాహులు ఊపిరి పిల్చుకున్నారని,ఈ నెల 8 న హైకోర్టులో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వేసిన మరో కేసు విచారణలో ఉన్నదనీ,అట్టి కేసు బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా తీర్పు వచ్చేలా,ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రభుత్వంతో పాటుగా అఖిలపక్షం తీవ్రంగా కృషిచేయాలని,ప్రభుత్వం కోర్టుల ద్వార న్యాయపోరాటం ఒకవైపు,రాజకీయంగా అఖిలపక్షంతో డిల్లీలో పోరాటం మరోవైపు కొనసాగించాలని నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు. బీసీల న్యాయపరమైన హక్కులను అడ్డుకోవాలని చూడడం సమంజసం కాదని,56.33 శాతమున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే తప్పేలా అవుతుందని నరేందర్ బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకులను ప్రశ్నించారు బీసీలకు రాజ్యాంగ ఫలాలు స్వాతంత్ర్య ఫలాలు సక్రమంగా అందక రాజకీయంగా ఆర్థికంగా విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో కూడ తీవ్ర నష్టం జరుగుతున్న దృష్ట్యా ,బీసీ హక్కుల సాధనకు వాటి అమలుకు అడ్డుపడద్దని నరేందర్ విజ్ఞప్తి చేశారు బీసీల హక్కుల అమలుకు అడ్డుపడితే తెలంగాణ రాష్ట్ర సాధన లా మరో బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందని నరేందర్ అన్నారు.

# ఉద్యమ స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకు వెళ్తా ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**



బిజెపి పార్టీ కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినాక ఒక ఉద్యమ కారునిగా ఒక ఉద్యమ స్ఫూర్తితో బిజెపి పార్టీని జిల్లాలో తిరుగులేని శక్తిగా మలుస్తానని ఆనాడు తెలంగాణ ఉద్యమంలో టీయర్ గ్యాస్ దెబ్బలు తాకినా ఉద్యమాన్ని వదిలిపెట్టి పోలేదని స్వరాష్ట్ర కాంక్షనే లక్ష్యంగా ముందుకు సాగానని లాటి దెబ్బలు తిన్నానని అదే ఉద్యమ స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకుపోతానని బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం సంజీవులు తనపైన పెట్టిన బాధ్యతను తూచ తప్పకుండా పాటిస్తానని. రానున్న స్థానిక సంస్థలలో పార్టీకి ఎక్కువ స్థానాలు వచ్చేలా కృషి చేస్తానని తెలియజేశారు. అంతేకాకుండా ఉద్యమ స్ఫూర్తిని, ఉద్యమ టైం లో ప్రజలతో ఉన్న సంబంధాలు, క్షేత్రస్థాయిలో ప్రజలతో ఆయనకున్న అనుబంధం ప్రజా సమస్యలపై చేసిన పోరాటం, పాత కొత్త వాళ్లతో అనుబంధం బిజెపి పార్టీ కి ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు వ్యాఖ్యానించారు. తాను ఈరోజు స్థానానికి చేరుకోవడానికి తన తల్లిదండ్రుల దీవెనలు ఆత్మకూర్ ప్రజల ఆశీర్వచనమే ఈ స్థాయికి తీసుకొచ్చిందని ఆత్మకూరు ప్రజలను మరువనని తెలియజేశారు

# ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

- ఎంపీపీ బాకా ఈశ్వరి

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**



మండల పరిషత్ కార్యాలయంలో ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని మండల గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంపీపీ బాక.ఈశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల వ్యాప్తంగా అనేకమందికి నూతన ఆధార్ కార్డు పొందలేని వారు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆధార్ కలిగి ఉన్న పేర్లు తప్పు ఉండి, పుట్టిన తేదీ తప్పు ఉన్నవారు ఈ కేంద్రం ని ఉపయోగించుకూని తప్పులను ప్రజలు సరి చేసుకోవాలని ఆమె మండల ప్రజలకు కోరారు. పిల్లలకు ఆధర్ మరింత ముఖ్యమని ఆమె చెప్పారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన ఆధార్ ఆపరేటర్ కే సింహాచలం వద్దకు వెళ్లి మీయొక్క ఆధర్ మస్యలను తెలుపగలరని ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు కే సింహాచలం ఫోన్ నెంబర్ 9490798642 కుసంప్రదించాలని ఎంపీపీ తెలిపారు.

# అంబేడ్కర్ విగ్రహాన్ని కాల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

## ప్రజల మధ్య చిచ్చు పెట్టే వారిని వదిలి పెట్టొద్దు

**దేవరాపల్లి/చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కాల్చిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దేవరాపల్లి అంబేద్కర్ యూత్ సంఘం, మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కాటపల్లి అప్పారావు స్థానిక విలేకరులతో సోమవారం మాట్లాడారు. జీడీ నెల్లూరు నియోజకవర్గం, వెదరుకుప్పం మండలం, దేవళం పేటలో గుర్తు తెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాంను కాల్చడం అమానుషమైన చర్యగా పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే అంబేద్కర్ విగ్రహాన్ని పునః ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. దీనికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మళ్లీ ఇటువంటి దుస్స సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జస్టిస్ గవాయ్‌పై దాడి యత్నం దేశ చరిత్రలో ఇదో చీకటి రోజు - ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్ 6నీలగిరి వార్త ప్రతినిధి**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ ట్వీట్ చేశారు. దేశ న్యాయవ్యవస్థలోని అత్యున్నత అధికారిపై దాడి చేసి బెదిరించడానికి జరిగిన దుర్మార్గపు ప్రయత్నాన్ని తాను మాటల్లో ఖండించలేనని చెప్పారు. ఇది మన దేశ చరిత్రలో చీకటి రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇటువంటి పిరికి దాడులకు తాను భయపడబోనని ధైర్యంగా ప్రకటించిన ధైర్యవంతుడైన ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ కి దేశ పౌరులతో కలిసి తాను సంఘీభావం ప్రకటిస్తున్నట్లు రాసుకొచ్చారు..సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ లాయర్ యత్నించాడు. కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. దీనిపై స్పందించిన జస్టిస్ గవాయ్.. ఇలాంటి ఘటనలు తనను ప్రభావితం చేయలేవని, తాను చలించడం లేదని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని వ్యాఖ్యానించారు. అనంతరం కోర్టులో ఉన్న లాయర్లను తమ వాదనలు కొనసాగించమని జస్టిస్ గవాయ్ కోరారు.

# హన్మకొండ డిసిసి భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న

ఎంపీ కావ్య ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు.

బిఆర్ఎస్ కా డొఖా కార్డ్ ను విడుదల చేసిన ఎంపీ కావ్య ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హన్మకొండ డిసిసి భవన్ నందు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి బి ఆర్ ఎస్ కా డొఖా కార్డ్ ను విడుదల చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ దళితుడ్ని సీఎం చేస్తానన్న కాపలాకుక్క ఫామ్ హౌస్ లో పడుకుంది.టిల్లుగాడేమో మా నాన్న నదులకు నడక నేర్పిండని చెబుతున్నాడు ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి విద్యార్థులను మోసం చేసిన కుటుంబం కల్వకుంట్ల కుటుంబం.నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి హామీని నెరవేర్చుకోలేదు కానీ ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారు.

మమ్మల్ని చార్ సౌ బీస్ అంటుండు.వాళ్ల ఇంటిలోనే డెకాయిట్లు ఉన్నారు.లిక్కర్ స్కాంతో అడ్డంగా దొరికిన దొంగలు కల్వకుంట్ల దొంగలు.టిల్లుగాడు ఆస్ట్రేలియాలో వెయ్యి ఎకరాలు కొన్నాడని సమాచారం త్వరలోనే చిట్టా అంతా బయటికి తీస్తాం.అందుకే మేము కూడా నేడు బీఆర్ఎస్ కా ధోఖా బాజ్ కార్డు విడుదల చేశాము.దీన్ని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం చేయాలి విజ్ఞప్తి చేశారు.రానున్న స్థానిక సంస్థల



ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల వాళ్లకు బుద్ధి చెప్పాలి.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై దృష్టి

బిఆర్ఎస్‌ను గెలిపించడమే లక్ష్యం లింగాల కమల్ రాజ్

ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్ 6.



ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తల ముఖ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ వ్యతిరేక శక్తులు అన్నీ కలిసి పోటీ చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని కమల్ రాజ్ అన్నారు. ముఖ్యంగా, 'బాకీ కార్డుల' (హామీ కార్డుల) సమస్యలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నుండి మొదలుపెట్టి, అసెంబ్లీ ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీని ఓడించడమే బిఆర్ఎస్ ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని, ప్రజల మద్దతుతో తిరిగి తెలంగాణను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో స్థానిక బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకట్, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, బంక మల్లయ్య, పచ్చ సీతారామయ్య, బిక్షం, ఖాజా తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి బాకీ అనే పదం ఎత్తే అర్హత లేదు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ పార్టీకి బాకీ అనే పదం ఎత్తే అర్హత లేదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విమర్శించారు. సోమవారం హనుమకొండలోని డిసిసి భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ బాకీ కార్డు ప్రచారం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుందని మండిపడ్డారు. బీఆర్ ఎస్ పాలనలో 7 లక్షల కోట్ల అప్పులు చేసింది మీరు కాదా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఆ అప్పులకు వడ్డీలు కడుతూనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారికి బీఆర్ఎస్ మద్దతు ఇవ్వకుండా బిజెపి కొమ్ము కాసిందని విమర్శించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అన్యాయం చేసిందన్నారు. యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ లను నియమించకుండా విద్యార్థులకు అన్యాయం చేసిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్నారు, ఇంటికో ఉద్యోగం ఇలా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. రైతుబంధు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. 40 లక్షల మంది పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా బాకీ పడ్డది భారత రాష్ట్ర సమితి కాదా అని నిలదీశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అక్రమాలను సరి చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ, సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణంతో



పాటు యువతకు 59 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఈ స్థాయిలో ప్రజా సంక్షేమానికి కృషి చేసిన రాష్ట్రం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ చేస్తుంది బాకీ కార్డ్ కాదు అని అది డోకా కార్డు అని విమర్శించారు. ఈ డోకా కార్డు ద్వారా ప్రజలకు ఆధారాలతో సహా నిజాలు తెలియజేస్తామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు రానున్న రోజుల్లో అండగా నిలవాలని ఎంపీ డా. కడియం కావ్య కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పనులు వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , డి ఎఫ్ ఓ అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి పాల్గొని కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్ లో గ్రీన్ కవరింగ్, ఆర్ ఓ బి పనులు, కూడా లేఅవుట్, డ్రైనేజీ,ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ తదితర పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ మాస్టర్ ప్లాన్ ఆమోదించి అత్యాధునిక సదుపాయాలతో పార్కును అభివృద్ధి చేయుటకు ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు , కాంట్రాక్టర్లను ఆదేశించడం జరిగిందని అన్నారు. రోడ్ల, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం మౌలిక సదుపాయాల అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, హౌసింగ్ లేఅవుట్, స్కూల్ బిల్డింగ్స్, గ్రామపంచాయతీ, వెటర్నరీ ఆసుపత్రి, పబ్లిక్ హెల్త్ సెంటర్,వాటర్ సప్లై,పవర్ సప్లయ్,పనులు వేగవంతంగా చేసి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో 12 వేల ప్లాంటేషన్ 15 రోజుల్లో పూర్తి చేయాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో ఇండస్ట్రియల్ జోనల్ మేనేషర్ స్వామి, కూడా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి , ట్రాన్స్ కో ఎస్ .ఇ, ఇరిగేషన్ ఎస్. ఇ., ఇ ఇ., ఎన్పీడీసీఎల్ ఎస్ ఇ.గౌతంరెడ్డి, మిషన్ భగీరథ ఈ మాణిక్యరావు, ఆర్ అండ్ బి డి ఇ దేవిక, గీసుకొండ తహసిల్దార్ రియాజుద్దీన్, సంగెం తహసిల్దార్ రాజకుమార్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



# వనంవారి కిష్టాపురం స్కూల్‌లో చెట్టుపై పిడుగు తప్పిన పెను ప్రమాదం

ముదిగొండ, నీలగిరి వార్త, అక్టోబర్ 6.

ముదిగొండ మండలంలోని వనంవారి కిష్టాపురం ప్రభుత్వ హైస్కూల్‌లో సోమవారం పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. అకస్మాత్తుగా వర్షం కురుస్తుండగా, స్కూల్ ప్రాంగణంలోని గిన్నెపండు చెట్టుపై భారీ పిడుగు పడింది. పిడుగు ప్రభావంతో చెట్టు మధ్య నుంచి చీలిపోగా, ఆ పెద్ద శబ్దంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురయ్యారు.సంఘటన సమయానికి విద్యార్థులు తరగతి గదుల్లో ఉండటంతో ప్రాణనష్టం జరగలేదు. అయితే పిడుగు శబ్దంతో కొంతసేపు స్కూల్ ఆవరణలో ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలిసిన గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు వెంటనే స్కూల్‌కు చేరుకుని పరిస్థితిని ఆరాతీశారు.అదృష్టవశాత్తూ ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్కూల్ ప్రాంగణంలో ఉన్న విద్యార్థుల భద్రత కోసం అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# ముదిగొండలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు సిఐ మురళి హెచ్చరిక

ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్ 6

ముదిగొండ మండలంలో ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. పెద్దమండవ, గంధసిరి, మున్నేరు ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను సిఐ మురళి ఆదేశాల మేరకు సువర్ణాపురం వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఈ ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లపై కేసులు నమోదు చేశారు. సిఐ మురళి మాట్లాడుతూ, అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసే వారిని ఎలాంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ట్రాక్టర్ యజమానులు మరియు డ్రైవర్లు సరైన పత్రాలు, లైసెన్స్ లేకుండా రవాణా చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారు వివాదాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ రవాణా కార్యకలాపాలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ మురళి విజ్ఞప్తి చేశారు. గత పదిరోజుల్లోనే ముదిగొండ మండల పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 30 ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో చట్టం, శాంతి భద్రత కాపాడేందుకు పోలీసులు తగిన చర్యలు కొనసాగిస్తామని సిఐ మురళి స్పష్టం చేశారు.



# డ్రైన్ లలో పేరుకు పోయిన చెత్త ను తొలగించాలి

నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

మట్టే వాడ వాటర్ ట్యాంక్ ప్రాంతంలో వాల్వ్ ఏర్పాటు పనుల పరిశీలన

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

డ్రైన్ లలో పేరుకు పోయిన చెత్త ను ఎప్పటికపుడు తొలగించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.సోమవారం బల్దియా పరిధి 24 వ డివిజన్ మట్టేవాడ వాటర్ ట్యాంక్ తో పాటు గోపాల స్వామి గుడి వార్త ఆఫీస్ ఎదురు గల్లి ప్రాంతాలలో మేయర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్వహించాల్సిన విధులు పై తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా మట్టేవాడ వాటర్ ట్యాంక్ ను సందర్శించిన మేయర్ మాట్లాడుతూ 24,28,29 డివిజన్ లలో గత రెండు రోజులుగా నీటి సరఫరా లో అంతరాయం కలిగిన నేపథ్యం లో వాటర్ ట్యాంక్ లో పర్యటించి దెబ్బతిన్న ఔట్ లెట్ వాల్వ్ ను పరిశీలించడం జరిగిందని అట్టి వాల్వ్ స్థానం లో నూతన వాల్వ్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని మేయర్ అన్నారు.గోపాలస్వామి గుడి నుండి వార్త ఆఫీస్ ఎదురు గల్లి వరకు క్షేత్ర స్థాయిలో పర్యటించిన మేయర్ డ్రైన్ లో పేరుకు పోయిన చెత్త ను పరిశీలించి ఎప్పటికపుడు చెత్త నిల్వవుండకుండా శుభ్రం చేయాలని ప్రధాన రహదారి వెంట డ్రైన్ ను నిర్మించాలని అంతేకాకుండా ఈ ప్రాంతం లో కల్వర్టు ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ రామ తేజస్వి శిరీష్ సానిటరీ డి ఈ రాగి శ్రీకాంత్ సూపర్వైజర్ గోల్కొండ శీను ఏ ఈ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



# మాచాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మార్వో ప్రేమ్ కుమార్ ఎంపీడీవో ప్రకాష్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోల ప్రక్రియ అధికారకంగా ప్రారంభమైంది. గ్రామ రైతుల సౌకర్యార్థం గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని (ప్యాడి ప్రోక్యుమెంట్ సెంటర్) సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల ఎమ్మార్వో ప్రేమ్ కుమార్, ఎంపీడీవో ప్రకాష్ హాజరయ్యారు. ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర వివరాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీమన్నారాయణ గౌడ్, ఏఈఓ రవీందర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల సంతోషాన్ని వ్యక్తపరిచారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రాంపూర్ లోని వీఎమ్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల, మడికొండ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల కళాశాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపునకు ఈ రెండు విద్యాసంస్థల్లో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.హనుమకొండ సుబేదారిలోని రెడ్ క్రాస్ సొసైటీ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ఈవీఎం లను భద్రపరిచే గోదాం భవన నిర్మాణ తుది దశ పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.సోమవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తుది దశకు చేరుకున్న పనులను త్వరగా పూర్తి చేసి అప్పగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు
## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, రిజ్వాన్ భాషా షేక్, జిల్లా అధికారులతో కలసి అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్షా సమావేశ%శీ% నిర్వహించారు.వరంగల్ స్థానిక సంస్థల ఎన్నికలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతునట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.

సోమవారం హనుమకొండ లోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వరంగల్,హనుమకొండ జనగామ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరీష్, రిజ్వాన్ బాషా షేక్, డిసిపిలు, ఏసీపిలు, జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చెక్ పోస్టుల ఏర్పాటు, బందోబస్తు, స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై పోలీస్ కమిషనర్, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీసీపీలు, జిల్లా పంచాయతీ అధికారులు, జడ్పీ సీఈవోలు, ఆర్డీవోలు, ఏసీపిలతో సమీక్షించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని పేర్కొన్నారు. గత ఎన్నికల నిర్వహణలో అనుసరించిన విధానం, నమోదైన కేసులపై పరిశీలన చేయాలని అధికారులకు, ఏసీపిలకు కమిషనర్ సూచించారు. రూట్ లు, జోన్ల వారిగా మ్యాపులను సిద్ధం చేయాలన్నారు. జిల్లాల సరిహద్దుల్లో చెక్ పోస్టు లను, ఎస్ఎస్టీ బృందాలను ఏర్పాటు చేసి డబ్బు, మద్యం తరలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి చర్చించిన అంశాలలో పోలీస్ శాఖ తరపున చేయాల్సిన అన్ని చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా




కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. రూట్ మ్యాపులను ఎంపీడీవో లు, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న రెండు రెవెన్యూ డివిజన్ల వారీగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. చెక్ పోస్ట్, ఎస్ఎస్ టి బృందాలు తనిఖీలు చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు నియమించు సిబ్బంది, పోలింగ్ కేంద్రాల, రూట్ ల ఏర్పాటు పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులు సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో సజావుగా ఎన్నికల నిర్వహణపై సమీక్ష చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అంత సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి సంధ్యారాణి, జడ్పీ సీఈఓ లు రవి, రామ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారులు కల్పన, లక్ష్మీ రమాకాంత్, సస్వరూప, ఆర్డిఓ ఉమారాణి, ఇతర అధికారులతో పాటు ఏసీపీలు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల రసాయనశాస్త్ర విభాగానికి పుస్తకాల బహుకరణ!

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రసాయనశాస్త్ర విభాగానికి విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్ రామన్న తన సేకరణలోని విలువైన రసాయన శాస్త్ర పుస్తకాలను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి కి అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంలో ప్రొఫెసర్ రామన్న శ్రద్ధ, శాస్త్రవేత్తల పట్ల గౌరవం, విద్యార్థుల శాస్త్రీయ అభివృద్ధి కోసం చేసిన ఈ బహుకరణ ప్రశంసనీయమని పుస్తకాలు రసాయన శాస్త్ర విద్యార్థులకు పరిశోధకులకు అవగాహన పెంపొందించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రసాయనశాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# సి ఎం ఆర్ రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశము

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారము సి ఎం ఆర్ రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశము ఐ డి ఓ సి మీటింగ్ హాల్ నిర్వహించి, ఖరీఫ్ 2024–25 సీజన్లలో బకాయి ఉన్న మిల్లర్ల ను గడువు తేదీ: 12.11.2025 లోగా సి ఎం ఆర్ పూర్తి చేయాలని మరియు మిల్లర్లకు రోజు వారీ టార్గెట్ పూర్తి చేయాలని, ప్రతి మిల్లును ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విజిట్ చేయాలని ఆదేశించినారు మరియు ప్రస్తుతం ప్రారంభం అయిన ఖరీఫ్ 2025–26 సీజన్ కి ధాన్యం సేకరణకు కి గాను మిల్లు కు కేటాయించిన ధాన్యాన్ని దించుకొని వెంటేనే ట్రక్ చిట్ ని పి పి సి సెంటర్ ఇంచార్జ్ లకు ఇవ్వాలని మరియు మిల్లర్ అక్నాలెడ్జిమెంట్ చేయాలని, ఇందువలన రైతు కు త్వరగా డబ్బులు ఖాతాలో జమ అవుతాయని మిల్లర్లకు ఆదేశించారు. ఇట్టి సమీక్ష సమావేశములో జిల్లా కలెక్టర్ పౌర సరఫరాలు), ఎఫ్ సి ఐ డిపో మేనేజర్, నిజామాబాద్ మరియు జిల్లా సివిల్ సప్లై అధికారి మరియు జిల్లా మేనేజర్ పౌర సరఫరాల సంస్థ వారు పాల్గొన్నారు.






# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు
## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, రిజ్వాన్ భాషా షేక్, జిల్లా అధికారులతో కలసి అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్షా సమావేశ%శీ% నిర్వహించారు.వరంగల్ స్థానిక సంస్థల ఎన్నికలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతునట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.

సోమవారం హనుమకొండ లోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వరంగల్,హనుమకొండ జనగామ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరీష్, రిజ్వాన్ బాషా షేక్, డిసిపిలు, ఏసీపిలు, జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చెక్ పోస్టుల ఏర్పాటు, బందోబస్తు, స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై పోలీస్ కమిషనర్, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీసీపీలు, జిల్లా పంచాయతీ అధికారులు, జడ్పీ సీఈవోలు, ఆర్డీవోలు, ఏసీపిలతో సమీక్షించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని పేర్కొన్నారు. గత ఎన్నికల నిర్వహణలో అనుసరించిన విధానం, నమోదైన కేసులపై పరిశీలన చేయాలని అధికారులకు, ఏసీపిలకు కమిషనర్ సూచించారు. రూట్ లు, జోన్ల వారిగా మ్యాపులను సిద్ధం చేయాలన్నారు. జిల్లాల సరిహద్దుల్లో చెక్ పోస్టు లను, ఎస్ఎస్టీ బృందాలను ఏర్పాటు చేసి డబ్బు, మద్యం తరలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి చర్చించిన అంశాలలో పోలీస్ శాఖ తరపున చేయాల్సిన అన్ని చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా




కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. రూట్ మ్యాపులను ఎంపీడీవో లు, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న రెండు రెవెన్యూ డివిజన్ల వారీగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. చెక్ పోస్ట్, ఎస్ఎస్ టి బృందాలు తనిఖీలు చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు నియమించు సిబ్బంది, పోలింగ్ కేంద్రాల, రూట్ ల ఏర్పాటు పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులు సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో సజావుగా ఎన్నికల నిర్వహణపై సమీక్ష చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అంత సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి సంధ్యారాణి, జడ్పీ సీఈఓ లు రవి, రామ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారులు కల్పన, లక్ష్మీ రమాకాంత్, సస్వరూప, ఆర్డిఓ ఉమారాణి, ఇతర అధికారులతో పాటు ఏసీపీలు పాల్గొన్నారు.

# అధ్యాపక కుటుంబానికి ఆర్థిక సహాయం!

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) జంతు శాస్త్ర విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ తిరుపతి అధ్యాపకుడు ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ దుర్వార్తతో విభాగం అంతటా విషాదం నెలకొంది. మరణించిన అధ్యాపకుని కుటుంబానికి సాయం చేయాలనే ఉద్దేశంతో విభాగంలోని సహా అధ్యాపకులు ముందుకొచ్చి ఆర్థిక సహకారం అందించారు.

విభాగంలోని అధ్యాపకులు కలసి మొత్తం రూపాయలు 60,500 సేకరించి, దివంగత అధ్యాపకుని కుమార్తె భవిష్యత్ విద్య కోసం ఫిక్స్డ్ డిపాజిట్ రూపంలో జమ చేశారు. ఈ సందర్భంలో అధ్యాపకులు, విద్యార్థులు మరణించిన సహచరుడి సేవలను స్మరించుకుంటూ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి ధైర్యం నూరిపోస్తూ, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.కేయూ క్యాంపస్లోని విద్యావర్గాలు ఈ ఉదారతను ప్రశంసించాయి. సహోద్యోగుల ఆప్తసహకారం విద్యావేత్తల మధ్య ఉన్న బంధాన్ని ప్రతిబింబిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలోడాక్టర్ త్రికోవెల బిక్షపతి, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రాంబాబు, డాక్టర్ రాజిరెడ్డి, డాక్టర్ రాము, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ విమల, డాక్టర్ వింధ్య రాణి, డాక్టర్ లక్ష్మారెడ్డి డాక్టర్ చంద్రమౌళి, స్వామి. తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ లో పెండింగ్ పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయండి
## నగర మేయర్ గుండు సుధారాణి
### 29 వ డివిజన్ లో పెండింగ్ పనుల పరిశీలన

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

29 వ డివిజన్ లో పెండింగ్ లో ఉన్న పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు.మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లో సోమవారం క్షేత్ర స్థాయిలో సందర్శించి పెండింగ్ లో ఉన్న పైప్ లైన్ పనులు సి సి కెమెరా ల ఏర్పాటు కొత్త కరెంట్ స్థంభాల ఏర్పాటు శానిటేషన్ తదితర పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ డివిజన్ లో ఆగిపోయిన పైపు లైన్ పనులను వెంటనే మొదలు పెట్టి పూర్తి చేయాలని డివిజన్ లోని ప్రధాన జంక్షన్ ప్రాంతాల్లో హైమాస్ట్ లైట్ లు ఏర్పాటు చేసి వాటికి సి సి కెమెరా లను అమర్చాలని డివిజన్ లలో ఉన్న పాత విద్యుత్ స్థంభాల స్థానం లో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని రామన్న పేట గాంధీ బొమ్మ వద్ద సి సి కెమెరా ల ఏర్పాటు తో పాటు సుందరీకరణ పనులు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డి ఈ శ్రీకాంత్ వార్డు ఆఫీసర్ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్ టిక్కెట్ బిసికే దక్కుతుంది- మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వాసం

న్యూఢిల్లీ,అక్టోబర్ 6నీలగిరి వార్త.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో వందశాతం బీసీకే సీటు వస్తుందనే నమ్మకం తనకు ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే పర్యటన చేస్తున్నట్లు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గణెశిష్ గెలిచారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఓటు వేస్తారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తోందని పొన్నం ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి పదేళ్లుగా దూరమైందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు సానుభూతి పేరిట మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని రోడ్డు మీద పడేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. షెడ్యూల్ కూడా రావడంతో అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలోకి వెళతామన్నారు. ఇదిలావుంటే 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో సోమవారం విచారణ జరిగింది.

# అక్రిడేషన్ కార్డు నోటిఫికేషన్ పొడగింపు ఉత్తర్వులపై ఆర్టిఐ కార్యకర్త ఆరోపణ

- అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు పత్రికలు అక్రిడేషన్ కార్డు పొందేది ఎప్పుడు ?
- ప్రభుత్వ రాయితీలు వర్కింగ్ జర్నలిస్టులకు అందేది ఎప్పుడు ?
- తెలంగాణ రాష్ట్రంలో ఫోర్త్ ఎస్టేట్ పై ప్రభుత్వం వైఖరి ఇదేనా ?

స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్, బొబ్బిలి సత్యనారాయణ





**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం నెలలు నెలలుగా అక్రిడేషన్ కార్డు పొడగింపు ఉత్తర్వులు జారీ చేయడంపై అర్హులైన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు , పత్రికలకు అక్రిడేషన్ పొందే అవకాశం కోల్పోతున్నారని తద్వారా జర్నలిస్టులందరు ప్రభుత్వ పథకాలు , ప్రయోజనాలను , రాయితీలను పొందలేకపోతున్నారని పెద్దపల్లి జిల్లాకు చెందిన స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తేదీ : 30 సెప్టెంబర్ 2025 న స్పెషల్ కమీషనర్ తెలంగాణ సమాచార , ప్రజా సంబంధాల శాఖ హైదరాబాద్ కి అక్రిడేషన్ కార్డు పొడగింపు ఉత్తర్వులపై ప్రధానంగా ఇంగ్లీషులో 3 అంశాలతో ఆర్టిఐ దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ అక్రిడేషన్ కార్డు నోటిఫికేషన్ ఇవ్వకుండా ప్రతి 3 నెలలకు ఒకసారి పొడగింపు ఉత్తర్వులు జారీ చేయడంపై అసహనాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు , పత్రికలకు , ప్రింట్ మీడియా , ఎలక్ట్రానిక్ మీడియా కు అందాల్సిన ప్రభుత్వ ప్రయోజనాలు పొందే అక్రిడేషన్ కార్డు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ఎందుకని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నాలుగు దిక్కుల ఉన్న సమాచారాన్ని ప్రజలకు ప్రభుత్వానికి చేరవేస్తున్న ఫోర్త్ ఎస్టేట్ పై ఎందుకు చిన్న చూపని ప్రతి 3 నెలలకు పొడగింపు ఉత్తర్వులు జారీ చేయడం. నిలిపివేసి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు , పత్రికలు అక్రిడేషన్ కార్డు పొందేలా అక్రిడేషన్ నోటిఫికేషన్ విడుదల చేయాలని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# కరీంనగర్ జాగృతిలో చేరికలు

సమస్యలు లేని సామజిక తెలంగాణ సాధన నే కవితక్క లక్ష్యం

42 శాతం బిసి రిజర్వేషన్ తోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలి

**కరీంనగర్ ప్రతినిధి: నిలగిరి వార్త:**

ఈరోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతిలో బిసి కుల సంఘాల నాయకులు శ్రీరాముల రమేష్, గర్షకుర్తి విద్యాసాగర్, కోత్వాల అంజనేయులు తదితరులు ఈరోజు జాగృతి చేరినారు వారికి జిల్లా జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ కండువ కప్పి జాగృతి లోకి అహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కవితక్క నాయకత్వంలో తెలంగాణ జాగృతిని కరీంనగర్ జిల్లాలో బలోపేతం చేయడం జరుగుతుందని మన సంస్కృతి, సంప్రదాయాలు, మన అస్తిత్వాన్ని కాపాడటం కోసం నిరంతరం జాగృతి కృషి చేస్తుందని వారు అన్నారు. తెలంగాణ ప్రజలకు సేవా చేయటమే లక్ష్యంగా కవితక్క జాగృతిని స్థాపించిందని ఇప్పుడు జాగృతిని మరియు అనుబంధ సంఘాలను బలోపేతం చెయ్యాటమే లక్ష్యంగా పని చేస్తాం అన్నారు. 42 శాతం రిజర్వేషన్ తోనే ఎన్నికలు జరపాలి కోర్టు బిల్ ను కొట్టివేస్తే మా దగ్గర ప్లాన్ బి సిద్ధంగా ఉంది అని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు రిజర్వేషన్ విషయంలో మోసం చేస్తే ప్రజలు కూడ కాంగ్రెస్ పార్టీని కతంచేసే చేసే ప్లాన్ తోనే ఉన్నారు.తెలంగాణ ప్రజలు కవితక్క నాయకత్వాన్ని కోరుకుంటున్నారని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఇప్పుడు అన్ని రంగాలలో వెనుకబడి పోయింది. సమస్యలు లేని సామాజిక తెలంగాణను సాధించాటమే కవితక్క లక్ష్యం అని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.



# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నిలగిరి వార్త : అక్టోబర్ 6 :**





స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని, ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం సైనికుల్లా కృషి చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు.సోమవారం రామగుండం పట్టణంలోని ఎ.వి ఫంక్షన్ హాల్లో జరిగిన అంతర్గాం మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొని ప్రసంగించారు.కోరుకంటి చందర్ మాట్లాడుతు అంతర్గాం మండల జడ్పీటీసీ అభ్యర్థి కౌశిక లత గెలుపు కోసం ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.“తెలంగాణ రైతులను రాజులుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. కానీ రైతులను రోడ్డుమీదకు తెచ్చిన ఘనత మాత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెందుతుంది,” అని ఆయన వ్యాఖ్యానించారు.కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి సాధించిందని, ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదేనని తెలిపారు. అంతర్గాం మండలాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ కార్యాలయ భవనాల నిర్మాణం కూడా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు.మూర్మూర్ వద్ద రూ.60 కోట్లతో లిఫ్ట్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి రైతులకు నీరు అందించిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను వివరించి, కాంగ్రెస్ బాకీ కార్డులు ప్రతి ఇంటికి అందించాలనీ బిఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు.కోరుకంటి చందర్ మాట్లాడుతూ “పార్టీకి కార్యకర్తలే బలం. మీరు సైనికుల్లా పని చేస్తే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా తప్పక ఎగురుతుంది,” అన్నారు.మాజీ కార్పొరేటర్ కౌశిక లత మాట్లాడుతూ“ఆడ బిడ్డకు ఆశీర్వాదం ఇవ్వాలి, రాబోయే ఎన్నికల్లో అంతర్గాం జడ్పీటీసీగా గెలిపించాలి'' అని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల అండతో ముందుకు సాగుతానని, గ్రామాల్లో కాంగ్రెస్ మోసాలను వివరించి ప్రతి ఇంటికి బాకీ కార్డులు అందిస్తామని తెలిపారు.బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక హరి మాట్లాడుతూ “కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి సాధించింది. ప్రజలు కాంగ్రెస్ మోసాలకు విసిగిపోయి మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి,” అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గోపు అయులయ్య యాదవ్, నడిపెల్లి అభిషేక్ రావు, కొల సంతోష్ గౌడ్, మట్ట లక్ష్మి, బందారి ప్రవీన్, ధరని రాజేష్, కొలిపాక మధుకర్ రెడ్డి, ధర్మాజీ కృష్ణ, సందెల మల్లయ్య, కొల్లూరి సతీశ్, రాములు, రమణ రెడ్డి, జె.వి.రాజు, పర్లపల్లి రవి, నిమ్మరాజుల రవి, తుంగపిండి సతీశ్, ఎలుక కోంరయ్య, సరన్ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవకుడిని వరించిన రాష్ట్రపతి అవార్డు

ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ పలువురి అభినందన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ గ్రామీణ మండలం నమిలిగుండు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగపల్లి మల్లేశం- భాగ్య దంపతుల కుమారుడు మని సాయి వర్మ నేషనల్ సర్వీస్ స్కీమ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా చేసిన సమాజ సేవకు గాను రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా సోమవారం ఢిల్లీలోని రాజ్ భవన్ లో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు మని సాయి వర్మ కు శుభాకాంక్షలు తెలిపారు యువత మరిన్ని మంచి పనులు చేసి రాష్ట్రానికి మరెన్నో అవార్డులు తేవాలని కొనియాడారు జిల్లా వ్యాప్తంగా కుమ్మరి కుల సభ్యులు మని సాయి వర్మని అభినందించారు

# భయం గుప్పెట్లో బ్రతుకులు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**





మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ కేంద్రంలో నివాసం ఉంటున్న రెడ్డి రాజేంద్ర ప్రసాద్ దిన పరిస్థితి చూస్తే ఎవ్వరికైనా బాధ కలుగుతుంది. పట్టణంలోని రెండోవ జూన్ కేంద్రంగా మూడు దశాబ్దాలుగా నివాసం ఉంటున్న మాజీ సింగరేణి కార్మికుడు స్వర్గీయ రెడ్డి కొమరయ్య కుటుంబం అవస్థలు అన్ని ఇన్ని కావు. ప్రసాద్ కుటుంబ సభ్యులు ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఇటీవల కురిసిన వర్షాలకు వారి గృహం కూలిపోయింది. ఆటో డ్రైవర్ గా దొరికిన చిన్న చిన్న పనులు చేసుకుంటూ పొట్ట పోసుకుంటున్న ప్రసాద్ కుటుంబం జీవనం కటిక పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న దుస్థితి కనిపిస్తుంది. కూలిన ఇంటిని తిరిగి నిర్మించుకునే శక్తి లేక వృద్ధాప్యంలో ఉన్న తల్లి కమలమ్మ ఇద్దరు చిన్న పిల్లలతో ప్రసాద్ దంపతులు కూలిపోయిన ఇంట్లో పాలిథిన్ కవర్లను కప్పి భయం గుప్పెట్లో బ్రతుకుతుండటం చూస్తే ఎవరికైనా జాలి కలగటం అటు పెడితే బాధ్యత గల ప్రభుత్వ అధికారుల పనితీరు పట్ల స్థానిక ప్రజలకు అసహనంతో పాటుగా అనుమానాలు కలుగుతున్నాయి. తీవ్ర వర్షాల కారణంగా ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం చెబుతు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం, శిథిలావస్థలో ఉన్న గృహాలు, కూలిన ఇళు కారణంగా గృహస్థులు తోపాటుగా ఇరుగుపొరుగు వారికి పొంచివున్న ప్రమాదాలను గుర్తించి అధికారులు జాగర్తలు తీసుకోవలసిన అత్యవసరమైన సమయంలో నిమ్మకు నీరెత్తినట్లు స్థానిక అధికారులు వ్యవహరించడం మందమర్రిలో కనిపిస్తుంది. ఇప్పటికిప్పుడు ఇల్లు నిర్మించుకునే శక్తి లేక ప్రసాద్ సోమవారం మండల తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మను కలిసి తాత్కాలికంగా ఉండేందుకు వెసులుబాటు కల్పించాలని వినతిపత్రం సమర్పించి వేడుకున్నారు. జిల్లా కలెక్టర్ ను సంప్రదించమని తను ఏమి చేయలేను అని ప్రభుత్వం నుండి అందే నష్టపరిహారం కోసం అవసరమైన వివరాలు స్వీకరించాలని వినతిపత్రాన్ని ఆర్.ఐ.కి ఫార్వర్డ్ చేయడం సదురు అధికారి సెలవులో ఉండటం కనిపిస్తుంది. కూలిపోయిన ఇంట్లో జీవనం సాగిస్తున్న ఐదుగురు కుటుంబ సభ్యులకు ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అని తహసిల్దార్ సతీష్ ను వివరణ కోరగా ప్రభుత్వం నుండి రెండు లేదా మూడు వేల రూపాయలు అందితే అందవచ్చు అని తన వంతు ఐదు వందల రూపాయలు ఇవగలను అని తన కార్యాలయ సిబ్బంది మరో పదిహేను వందల రూపాయలు ఆర్థిక సహాయం చేయగలమని మానవత్వంతో చెప్పారు. వేచిచూద్దాం బాధిత కుటుంబానికి బంగారు భవిష్యత్తు ఉన్న పసి పిల్లలకు బాధ్యతతో అధికారులు భద్రత కల్పిస్తారో లేక పాలకులు బరోసా ఇస్తారో..

# రైస్ మిల్లర్లు నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలి కలెక్టర్ ఎం.హరిత

## ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో జిల్లాలో వరి ధాన్యం సేకరణ బ్యాంక్ గ్యారెంటీ సీఎంఆర్ సరఫరా తదితర అంశాలపై జిల్లా లోని రా బాయిల్డ్ రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం హరిత మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఈ నెల మూడో వారంలో జిల్లాలో వరి కోతలు మొదలు కానున్నాయని తెలిపారు. ఈ సీజన్లో జిల్లాలో దాదాపు 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానున్నదని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు పలువురు రైస్ మిల్లర్ల అసోసియేషన్ నుంచి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు ఎఫ్సీఐకి బియ్యం ఇచ్చేందుకు బెడ్స్ ఇప్పించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించగా ప్రభుత్వ నిబంధవల ప్రకారం మిల్లర్లకు సహకరిస్తామని తెలిపారు సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్ డీఎం రజిత తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ మనోహర్ ఆసుపత్రిలో ఉచిత ఫైబ్రోసిస్ స్కాన్ శిబిరం

ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు డాక్టర్ మనోహర్ రావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని పట్టణంలో గల మనోహర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ బుధవారం ఉదయం10గంటల నుండి నిర్వహించబడనున్న ఫైబ్రోసిస్ స్కాన్ అనేది ఒక సాధారణ నొప్పిలేని సూదులు అవసరంలేని పరీక్ష ఈపరీక్ష ద్వారా కాలేయం ఆరోగ్య పరిస్థితిని ఖచ్చితంగా అంచనా వేయవచ్చు ముఖ్యంగా కొవ్వు కాలేయ వ్యాధి సిర్రోసిస్ మద్యపానంవల్ల వచ్చే కాలేయసమస్యలు ఊబకాయం క్రానిక్ హెపటైటిస్ బి.సి ఇతర కాలేయ సమస్యలను గుర్తించడానికి ఈ పరీక్ష ఉపయోగపడుతుంది. ఈ పరీక్షను ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు మద్యపానం అలవాటు ఉన్నవారు ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడు తున్నవారు ఊబకాయం కలిగినవారు తప్పక చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ శిబిరాన్ని డాక్టర్ కె.మనోహర్ ఎంబీబీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ నున్నారు వివరాల కోసం సంప్రదించవలసిన నంబర్లు 9000521404 9000584510 కాలేయాన్ని కాపాడు కోవడానికి ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించు కోవాలని సూచిస్తున్నారు

# పదవీకాలం ముగుస్తున్న అందని ప్రోత్సాహాలు!

## ఏకగ్రీవ పంచాయతీలకు అందని ద్రాక్షగా మారిన ప్రోత్సాహాలు!

## ఎదురుచూస్తున్న సర్పంచ్లు పట్టించుకోని అధికారులు.

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

సర్పంచ్ ఎన్నికల్లో ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహాలు అందిస్తామని అప్పటి ప్రభుత్వం అధికారులు ప్రకటించిన విషయం విధితమే. ప్రభుత్వ ప్రకటన చూసి ప్రోత్సాహం అందిస్తే పంచాయతీలు అభివృద్ధి పరచుకోవచ్చని గ్రామస్తులు భావించి పోటీ లేకుండా ఏకగ్రీవంగా సర్పంచ్ కొన్ని పంచాయితీలు ఎంపిక చేసుకున్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో 23 పంచాయతీలు ఉండగా ఐదు పంచాయతీలకు ఎన్నికలు జరగకుండా ఏకగ్రీవంగా సర్పంచ్లను ఎన్నుకున్నారు.

జేబీపురం, సర్పంచ్ గా గొల్లవిల్లి చిన్నమ్మలు, దండి సురవరం కోన అర్జున, సిరి జామ్ కన్నూరు సత్యవతి,పెద గోగాడ పైలా అచ్చయమ్మ, అడవిల అగ్రహారం సలాది లక్ష్మి. లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాటి నుండి నేటి వరకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది పంచాయతీ అభివృద్ధి పరచుకోవచ్చని సర్పంచులు ఎదురుచూస్తూనే ఉన్నారు. ఒక్కొక్క పంచాయతీకి జనాభా ప్రాతిపదికన 4నుండి సుమారు ఆరు లక్షల వరకు ప్రోత్సాహకాలు అందాల్సి ఉంది. నేటికీ సుమారు 4 సంవత్సరాల 6 నెలలు పూర్తవుతున్న ఇప్పటివరకు ప్రోత్సహక నిధులు అందించలేదు. దీంతో చీడికాడ మండలం లోని అయిదుగురు సర్పంచులు సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ ను కలిసి తక్షణమే నిధులు అందించాలనీ కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.



# అయ్యో ఎంత నిర్లక్ష్యం....!

## పార్టీ వ్యవస్థాపకుడిని పట్టించుకోని దేశం నేతలు!?

## అధికారం అందించిన నేత పట్ల నిర్లక్ష్యమా!!

**అరకులోయ. నీలగిరి వార్త ఉత్తరాంధ్ర బ్యూరో**

రాష్ట్ర పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పార్టీ పెట్టి పాలన అందించి అనేకమంది నేతలకు పగ్గాలు కట్టబెట్టిన వ్యవస్థాపకునీ నేడు నేతలు పట్టించుకోవడం లేదంటే పార్టీ వ్యవస్థాపకుని పట్ల ఎంత గురుభక్తి ఉందో ఇట్టే అర్థమవుతుంది. జయంతి వర్ధంతి వేడుకల రోజు పూలమాలలు వేసి స్వీట్లు పంచి మమ అనిపిస్తున్న నేతలు ఆ నేత విగ్రహాన్ని కనీసం పట్టించుకోకపోవడం చూస్తుంటే అల్లూరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ నేతలు పార్టీ వ్యవస్థాపకుడైన నందమూరి తారక రామారావు పట్ల ఎంత గురుభక్తి చూపుతున్నారో ఇట్టే అర్థమవుతుంది.అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గ పరిధిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గురుభక్తిని నాడు చాటుకున్నారు. నేడు అదే విగ్రహం ఎండకు ఎండి వానకు తడుస్తూ నిర్మాణస్య ప్రాంతంలో బిక్కు బిక్కుమని ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ నేతలు పట్టించుకోకపోవడం చూస్తుంటే పార్టీ వ్యవస్థాపకుడు పట్ల ఎంత శ్రద్ధ చూపుతున్నారో ఇట్టే అర్థమవుతుంది. అరకు ప్రాంతంలో నిర్మానుస ప్రాంతంలో విసిరి పడేసినట్లున్న విగ్రహానికి పైన కప్పులు, పెచ్చులు రాలిపోయి నామ రూపలు చెరిగి పోయి శిథిలా వాస్త విగ్రహంల దర్శనమిస్తుంది. అరకు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న దొన్నుదొర ఇంటికి కుతవేటు దూరం లో ఉన్న నీ విగ్రహానికి పక్కనే రహదారి ఉండడం

రోజు అదే రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్న తెలుగుదేశం పార్టీ నేతలకు ఈ విగ్రహం దుస్థితి కనిపించకపోవడం దురదృష్టకరం. ఎన్టీఆర్ పూర్వఫలాలు అనుభవవిస్తూ, విలాస వంత మైన జీవితాలు గడుపుతూ, అద్దాల మేడలో నివసిస్తూ, నచ్చిన రంగులు బట్టలు ,నచ్చినా ఆహారం తింటూ తెలుగుదేశం పార్టీ నేతలుగా చెప్పుకుంటున్న నాయకులకు పార్టీ వ్యవస్థాపకుని విగ్రహం పరిస్థితి కనిపించకపోవడం బాధాకరం. ఆ మహనీయుడు పూర్వ ఫలాలు అనుభవిస్తుఉంటే తక్షణమే చర్యలు తీసుకుని స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం పై శ్రద్ధ చూపించి విగ్రహాన్ని సరి చేసి పైన రేకులు ఊడిపోయిన పెచ్చులు శుభ్రపరిచి విగ్రహాన్ని తీర్చిదిద్దాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో సైతం విగ్రహం దుస్థితి ఇక్కడ దయానియంగా ఉందంటే పార్టీ వ్యవస్థాపకుని పై నేతలు ఎంత గురుభక్తి చూపుతున్నారో తేటతెల్లమవుతుంది. ఇప్పటికైనా కూటమి నేతలకు కనువిప్పు కలిగితే విగ్రహాన్ని అభివృద్ధి పరుస్తారని ఈ



ప్రాంతీయులు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు.

# సచివాలయం తరలింపు పై ఫిర్యాదు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రజలకు అందుబాటులో ఉండే సచివాలయాన్ని వేరే వార్డులోనికి తరలించడం సరికాదని ఐదవ వార్డ్ కౌన్సిలర్ మద్దిపట్ల సాయి గీత అన్నారు. 5 6 7 వార్డులకు ఐదవ వార్డులో ఏర్పాటు చేసిన సచివాలయంను ఏడవ వార్డులోనికి తరలించడం పట్ల వార్డులోని ప్రజలు సోమవారం ఆర్డిఓ కార్యాలయం నందు ఆర్డీవో రాణి సుస్మిత ను కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా కౌన్సిలర్ మద్దిపట్ల సాయిగీత మాట్లాడుతూ ఐదు ఆరు ఏడు వార్డులకు అందుబాటులో ఉండే విధంగా ఐదో వార్డు గోదావరి గట్టు సమీపంలో సచివాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని నేడు కొందరు స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రజలకు అందుబాటులో ఉండే సచివాలయాన్ని వేరే ప్రాంతంలోకి మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తక్షణమే సచివాలయాన్ని వేరే ప్రాంతానికి తరలించే ప్రయత్నాలను నిలిపివేయాలని కోరుతూ ఆర్డిఓకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. 5, 6, వార్డు ల లోని ప్రజలు పాల్గొన్నారు



# ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు ఆర్డీవో రాణి సుస్మిత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు డివిజన్ లో ప్రజల ఎటువంటి సమ స్యలనైనా సత్వరమే పరి ష్కరించే విధంగా చర్యలు తీ సుకుంటామని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాల యంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీల ను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ మీకోసం పిజి ఆర్ఎస్ ద్వారా ఆరు 6 అర్జీలు వచ్చాయని తెలిపారు. డివిజన్ అధికారులు మీకోసం పిజిఆర్ఎస్ కార్య క్రమంలో తప్పనిసరిగా హాజరయ్యి ప్రజల సమస్యలను తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం "1100 – మీకోసం కాల్ సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు నమోదైన మీ అర్జీ యొక్క స్థితిగతులు తెలుసుకోవచ్చునని తెలిపారు. మీకోసంలో వచ్చిన అర్జీల వివరాలు కొవ్వూరు పట్టణానికి చెందిన మద్దిపట్ల సాయి గీత, గతంలో 5, 6, 7, వార్డుల ప్రజలకు సం బంధించి 5 వ వార్డులో గ్రామ సచివాలయము ను ఏర్పాటు చేశారని, ప్రస్తుతం గ్రా మ సచి వాలయాన్ని 7 వ వార్డు లోకి మార్పు చేస్తున్నారన్నారు. కా వున ఐదవ వార్డ్ లోనే గ్రామ సచి వాలయాన్ని యధావిధిగా యధా స్థానంలో ఉండే విధంగా ఉంచాలని అర్జీ సమర్పించు కున్నారు. నిడదవోలు మండలం రావి మెట్ల గ్రామానికి చెందిన కవిటి కోటి సత్యం, విద్యుత్తు కలెక్షన్ కన్వర్షన్ చేయాలని అర్జీ సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# శిక్షణా తరగతులకు హాజరుకాని ఉపాధ్యాయులకు షోకాజ్ !!!

## ప్రతి విద్యార్థి లో చతుర్విధ ప్రక్రియను రాబట్టాలి!!

## జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజి

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

గత ఏడాది లో విద్యా ఫలితాలు తక్కువ గా వచ్చాయి.ఈ ఏడాది మాత్రం అలా జరిగితేఉపేక్షించేది లేదని అల్లూరి సీతారామరాజు (పాడేరు) జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజి స్పష్టం చేశారు.సోమవారం ముంచంగిపుట్టు లో జరుగుతున్న టరల్ శిక్షణ తరగతులను సందర్శించారు. శిక్షణ తరగతులకు హాజరు కానీ 11 మంది ఉపాధ్యాయులకు శోకజ్ నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం లో పదోతరగతి పరీక్షా ఫలితాలు ఆశాజనకంగా లేకపోతే చర్యలు తప్పవని సుతి మెత్తగా మందలించారు.గత విద్యాసంవత్సరం లో కేవలం47 శాతం మాత్రమే ఉత్తీర్ణులయ్యారు.ఈ విద్య సంవత్సరంలో మాత్రం ఖచ్చితంగా 80 శాతం ఉత్తీర్ణత ను రాబట్టాల్సిందేనని నొక్కి చెప్పారు.ఇప్పటికే ఇందుకోసం ప్రత్యేక విభాగం ఏర్పాటైంది.పరీక్షలు కూడా కట్టుదిట్టమైన భద్రత నడుమ జరుగుతాయి.వారాంతపు సమీక్షలు కూడా ఉంటాయన్నారు.టరల్ ద్వారా పొందిన శిక్షణ ను తరగతి గదిలో అమలుచేసి పిల్లల్లో ఆశించిన విద్యాప్రమాణాలను రాబట్టాలన్నారు.రాష్ట్రంలో ఈ ఒక్క జిల్లా లో మాత్రమే ఈ ప్రత్యేక శిక్షణ తరగతులు ( టీచింగ్ ఎట్ రీడింగ్ లెవెల్) నిర్వహిస్తున్నామన్నారు.రకరకాల సర్వే లలో విద్యార్థుల్లో కనీసం సామర్థ్యం లేనట్లు గా తేలడంతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక చొరవ తో ఈ ఏడాదిలో కూడా రెండో దఫా టరల్ తరగతులను కొనసాగిస్తున్నామన్నారు.ఈ ప్రత్యేక తరగతులు ద్వారా పొందిన బాగా వెనుకబడిన పిల్లల్లో అభ్యసన చతుర్విద ప్రక్రియ విద్యా సామర్థ్యాలను మెరుగు పరిచేలా అవసరమైన తర్ఫీదు ఇవ్వాలన్నారు. కొంత మంది ఉపాధ్యాయులు డిఇఓ ట్రైనింగ్ సెంటర్ కు విజిట్ చేసే సమయం లో హాజరు కాక పోవడం వల్ల సంబంధిత టీచర్స్ మీద షోకాజ్ నోటీసు లు జారీ చేస్తామని చెప్పారు.దీనికి ముందు మండవిద్యాశాఖాధికారులు కోడా కృష్ణ మూర్తి ,బి.త్రినాధ్ ప్రారంభోపన్యాసం చేసారు.పదోతరగతి పిల్లల్లో సైతం చదవడం,రాయడం రాని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.శత శాతం ఉపాధ్యాయులు ఈ శిక్షణ లో భాగస్వామ్యమై పిల్లల్లో విద్యాప్రమాణాలను మెరుగు పరిచేందుకు కృషి చేయాలన్నారు.అట్టడుగున ఉన్న ముంచంగిపుట్టు మండలాన్ని తొలి స్థానంలో కి తీసుకురావడానికి పరస్పర సహకారం తో ముందుకెళ్లాలన్నారు. ముంచంగిపుట్టు క్లస్టరు బాలురు 1,2 ప్రధానోపాధ్యాయులు, పెదగూడ, లబ్బురు, లక్ష్మీపురం క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు,ప్రథమ్ టీం రిసోర్స్ పర్సన్ హరిబాబు క్లస్టర్ రిసోర్స్ మోనటరింగ్ టీచర్లు.అనిల్, గౌరీశంకర్, సూర్య నారాయణ ,సురేష్, ఈశ్వర్,భాస్కర్, అనుసంధాన కర్తలు గా వ్యవహరించారు.



# వనుగుమ్మ లో విశ్వకర్మ యోగి గ్రామ సభ

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని వనుగుమ్మ లో విస్మకర్మ యోగి గ్రామ సభ సమావేశాన్ని నిర్వహించారు.గ్రామ గ్రామాల పర్యటన గ్రామ సమస్యలపై గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహిస్తున్నారు.

స్థానిక(ఎంపిటిసి మండల ప్రజాపరిషత్తు ఉపాధ్యక్షురాలు సిరగం భాగ్యవతి వనుగుమ్మ పంచాయతీసర్పంచ్ కిరసాని మిల్కి ఆధ్వర్యంలోవిశ్వకర్మ యోగి కార్యక్రమంలో ద్వారా వలయిభీరు, మొక్కపుట్టు గ్రామాలకు పర్యటించారు. గ్రామ సమస్యలపై గ్రామ సభ ఏర్పాటు చేస్తూ గ్రామ ప్రజలతో సమస్యలపై అడిగి తెలుసుకుంటూ గ్రామ సమస్యలను స్థానిక పంచాయతీ అధికారిలకు వివారిస్తూ సమస్య పరిష్కారం కొరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు సహకరిస్తామని తెలియజేశారు.ఎంపిటిసి, సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పరిధిలో ఎటువంటి సమస్య ఉన్న మా పరిధిలోకి తీసుకు రాగలరని తెలియజేస్తూ ఆ సమస్యకి పరిష్కార మార్గానికి తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని గ్రామ ప్రజలకు తెలియజేశారు ఈ ప్రోగ్రాం ద్వారా వచ్చిన సమస్య పట్ల తప్పకుండా ఉన్నతాధికారులు తెలియజేస్తూ ఎల్లవేళ ప్రజల సమస్యలపై మేము ముందుకు ఉంటూ పరిష్కార మార్గానికీ చూపుటకు మా వంతు కృషి ఉంటుంది సభనియంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైసీపీ పంచాయితీ అధ్యక్షులు కార్యదర్శులు, రాజేంద్ర,ధనుర్జాజయ్,బాబుల,బలరాం,జినుు, నాకుల్,సుంద్రో,బలరాం దేవా,నీలకంఠం వనుగుమ్మ పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ రంగబయలు పంచాయతీ కార్యదర్శి భగత్రం ఇంజినీర్ అసిస్టెంట్ సుధీర్ వెటర్నరీ అసిస్టెంట్ పరశురాం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# 10 లక్షల వ్యయం మూడేళ్లకే శిథిలం!!

## గుత్తేదారు స్వార్థం నాణ్యత లోపం ప్రజలకు శాపం.

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**



ప్రజలకు తాగునీరు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం నిధులు కేటాయిస్తే గుత్తేదారు స్వార్థంతో నాణ్యతకు పాత్ర వేసి నిర్మించిన మంచినీటి పథకం మూడేళ్లకే శిథిలం కావడంతో గ్రామస్తులకు శాపంగా మారింది. గుక్కెడి నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో నాణ్యత లోపంతో నిర్మించిన మంచినీటి పథకం ఉపయోగపడకపోవడం వల్ల గిరిజనులు అష్ట కష్టాలు పడుతున్నారు. నిర్మాణ సమయంలో అధికారులు గుత్తేదారు ఇచ్చే ఆమెకు లోనై నిర్లక్ష్యం వహించడంతో నాణ్యత లోపించి నేడు వారికి శాపం గా మారింది. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలంలోని బూసిపుట్టు గ్రామంలో మూడేళ్ల క్రితం మంచినీటి పథకం నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో బోర్గం గణేష్ అనే వ్యక్తి నిర్మాణ బాధ్యతలు తీసుకున్నారు. నిర్మాణం లో నాణ్యత పాటించకపోవడంతో మూడేళ్లకే శిథిలావస్థకు చేరింది.తాగునీటి కోసం గ్రామస్తులు మరమ్మతులు చేసుకుంటూ వినియోగించుకుంటున్నప్పటికీ ఫలితం కనిపించడం లేదు. ఇదే కాకుండా బూసిపుట్టు లో ఆర్ఓ ప్లాంట్ నిర్మించి 2 సంవత్సరాలు అవుతుంది ఇవి ఎందునిమిత్తం నిర్మించారో తెలియడం లేదు ప్లాంట్ కు తాళం వేసి ఉపయోగించకుండా నిలిపివేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుత్తేదారుపై చర్యలు తీసుకొని గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలనీ గ్రామానికి చెందినకంచం మిన్నారావు, వార్డ్ మెంబర్ వంతల బొంజి బాబు కిలో జలంధర్, పంచాయతీ కార్యదర్శి వంతల గణపతి,కిలో ధనుర్జయి, రావెల్లి రామదాసు కోరుతున్నారు.



# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా చాగల్లు మండలం ఊనగట్ల గ్రామంలో ఇంటింటికి వెళ్లి జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు లబ్ది చేకూరుతుందని ఊనగట్ల సొసైటీ చైర్మన్ బొల్లిన శివ నాగేంద్ర తెలియజేశారు. పేద మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు తెచ్చారన్నారు. జివిఎస్టీ 2.%వా% ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 15,000 ఆదా అవుతుందన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్ను తగ్గించడం జరిగిందని ప్రజలకు అవగాహన కల్పించారు. . బొల్లిన శివ నాగేంద్ర మాట్లాడుతూ జీఎస్టీ తగ్గించడం వలన పేద మధ్య తరగతి వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



# గోవాడ స్టేట్ బ్యాంకులో డ్వాక్రా రుణాలు స్వాహా.!!!

**స్టేట్ బ్యాంక్ ను ముట్టడించిన డ్వాక్రా మహిళలు!!!**

**మూడు గంటల పాటు బ్యాంకు మూసివేత,!!!**

**నిలిచిన లావాదేవీలు!!!!**

**వెలుగు సిబ్బంది చేతివాటం,**

**రూ. కోటి 20 లక్షల స్వాహా!!**

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని గోవాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సుమారు రూ. 7.50 లక్షలు డ్వాక్రా రుణాలను బ్యాంకు అధికారులు స్వాహా చేశారని, తమకు న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేస్తూ, సింహాద్రి పురం గ్రామ శివారు సబ్బవరపు కళ్ళాలకు చెందిన మహిళలు సోమవారం గోవాడ స్టేట్ బ్యాంకు వద్ద ఆందోళనకు దిగారు. బ్యాంకు తెరిచే సమయానికి బాధిత డ్వాక్రా మహిళలు బ్యాంక్ సిబ్బందిని లోపలికి వెళ్లకుండా అడ్డంగా కూర్చుండిపోయారు. దీంతో సుమారు మూడు గంటలపాటు బ్యాంకు లావాదేవీలు నిలిచిపోయాయి. స్థానిక పోలీసులు నచ్చచెప్పినప్పటికీ మహిళలు ఆందోళన విరమించలేదు. దీనిపై వివరాల్లోకి వెళితే,.. గ్రామానికి చెందిన సిద్ధి వినాయక, శ్రీ రామ డ్వాక్రా సంఘం, అలాగే మరికొన్ని సంఘాల వారు బ్యాంకు నుండి ఎటువంటి రుణము తీసుకున్నప్పటికీ, తీసుకున్నట్లుగా ఉండడంతో కొత్తగా తమకు లోన్ ఎవరూ ఇవ్వడం లేదని దీనిపై పలుమార్లు బ్యాంకు సిబ్బంది అడిగినప్పటికీ ఫలితం లేదని మహిళలు వాపోయారు. 2024 ఫిబ్రవరిలో దీనిపై గతంలో పలు పత్రికల్లో వార్తలు వచ్చాయి. సిద్ధి వినాయక గ్రూప్ పేరుతో సుమారు రెండు లక్షల రూపాయలు, శ్రీరామ డ్వాక్రా సంఘం పేరుతో 7.50లక్షల రూపాయలు లోన్లు తాము తీసుకోపోయినను, తీసుకున్నట్లు చెబుతున్నారని, బాధ్యులపై చర్యలు తీసుకుని తక్షణమే తమకు ఎన్ఓసి ఇప్పించాలని, లేకుంటే తాము ఆందోళన విరమించేది లేదని డ్వాక్రా మహిళలు సుమారు మూడు గంటలకు పైగా ఆందోళనకు దిగారు. తీవ్ర ఉద్రిక్తత పరిస్థితుల మధ్య పోలీసులు డ్వాక్రా మహిళలకు నచ్చచెప్పారు. ఆందోళనకు దిగిన వారిలో ఎస్. శివలక్ష్మి, శ్రీదేవి, వి.గీతాకుమారి, సన్యాసమ్మ, వి.సూర్య యోగిత, ఎస్.సంధ్య, మణి, వెంకటలక్ష్మి, తదితరులు వున్నారు. వెలుగు ఏపీవో దామోదర్ తిలక్ : సింహాద్రిపురం వెంకన్నపాలెం, ముద్దుర్తి నరసయ్యపేట గ్రామాల్లో గల నాలుగు డ్వాక్రా మహిళా గ్రూపుల నుండి సుమారు కోటి 20 లక్షల రూపాయలు ఏడాది క్రితమే స్వాహా అయినట్లు గుర్తించామన్నారు. వెలుగు వివో సి.ఎ లు స్వాహా చేసినట్లు తమ





ప్రాథమిక విచారణలో తేలిందని, వారిపై ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం ఉన్నతాధికారుల సిఫార్సుల మేరకు విధుల నుండి తొలగించినట్లు తెలిపారు. డ్వాక్రా నిధులు స్వాహా చేసిన వారిపై పోలీసల కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 80 లక్షల మేర రికవరీ చేశామన్నారు. మిగిలిన సొమ్ము రికవరీ చేసేందుకు పోలీసులను సంప్రదిస్తున్నామన్నారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. చోడవరం సిఐ అప్పలరాజు, ఎస్ ఐ జోగారావులు మహిళలు, బ్యాంకు సిబ్బందితో సంప్రదింపులు జరిపి, సుమారు మూడు గంటల ఆందోళన అనంతరం బ్యాంకు విధులకు ఆటంకం లేకుండా మహిళల ఆందోళనను విరమింప చేశారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ తో ప్రజలకు మేలు ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని శాసనసభలు ముప్పిడివెంకటేశ్వరరావు అన్నారు జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో సోమవారం ఇంటింటికి, పలు వ్యాపార సంస్థలు దగ్గరకు వెళ్లి జిఎస్టి కరపత్రాలను అందజేశారు అనంతరం అవగాహన కల్పించారు. శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు తెచ్చారన్నారు. జిఎస్టీ 2.%౫% ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 15,000 ఆదా అవుతుందన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పైడిమెట్ల ఎత్తిపోతల పథకం వైస్ చైర్మన్ జి సత్తిబాబు , ఉప సర్పంచ్ డి శేషు దత్తుడు , కె గణపతి ఆవుల కృష్ణ, బాలకృష్ణ కె వంశీ కూటమి నాయకులు పాల్గొన్నారు



# కాసులు ముడితే కన్నెత్తి చూడరు!? నిద్రమత్తులో అటవీశాఖ

**సమాచారం ఇస్తేనే పట్టుకుంటామంటున్న ఫారెస్ట్ అధికారులు**

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం నియోజకవర్గంలో అటవీ శాఖ ప్రభుత్వ అనుమతులు లేకుండా అకేషియా, టేకు చెట్లను, అడవులను యదేచ్ఛగా నరికేస్తున్నను అటవీ శాఖ అధికారులు ముద్దు నిద్ర నటిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటవీశాఖ, రెవెన్యూ అధికారులు అనుమతి లేకుండా, గిరి ప్రాంతాలు ప్రభుత్వ భూముల్లోనూ విలువైన అటవీ సంపదను ఇష్టానుసారం నరికేస్తున్న అక్రమార్కులు సీ ఫీజు ల రూపంలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు.కాసులు ముడితే, అధికారులు అక్రమార్కుల వైపు కన్నెత్తి చూడరని స్థానికులు ఆరోపిస్తున్నారు. లక్షల రూపాయలు విలువచేసే చెట్లను నరికేస్తుంటే సమాచారం ఉన్నను, తెలియనట్టు నటిస్తున్న అటవీశాఖ అధికారులు, ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తేనే, తప్ప అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఇప్పటికైనా అడవులను, చెట్లను కాపాడాలని ప్రభుత్వ అధికారులు స్పందించాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.





# సొంత నిధులతో పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

ఐ పంగిడి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల సొంత నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ బృందం పాఠశాల గ్రౌండ్లో జెసిబి తో క్లీన్ అండ్ గ్రీన్ చేసి అనంతరం లాంగ్ జంప్ ఐ జంప్ ప్లేస్ ని ఇసుకతో తయారు చేయడం మరియు గ్రౌండ్ చుట్టూరు రన్నింగ్ ట్రాక్ వేయడం జరిగింది పిల్లలకు మా నుంచి ఎటువంటి హెల్ప్ చేయడానికి సిద్ధంగా ఉంటామని ఉపాధ్యాయులకి చెప్పడం జరిగింది అభివృద్ధి కార్యక్రమాలు చేసిన అందుకు ఉపాధ్యాయులు గ్రామస్తులు జొన్న బాలకృష్ణ టీంకు అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ ఫోర్త్ వార్డ్ మెంబర్ బొల్లా నాగరాజు ఫస్ట్ వార్డ్ నెంబర్ కామన బుల్లి రాజు క్లస్టర్ పాలడుగుల శ్రీనివాస్ ఐటీడీపీ సిరి బొమ్మల నరేష్ ఆత్కూరి నాగేంద్ర వీరమల్ల సత్యనారాయణ జేవిఎన్ హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు



# ప్రభుత్వాసుపత్రికి రోజు రోజుకు పెరుగుతున్న రోగుల తాకిడి

**వాతావరణం మార్పులతో ప్రబలుతున్న అంటువ్యాధులు**

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఇటీవల కురుస్తున్న వర్షాలతో చోడవరం చుట్టుపక్కల గ్రామాల్లో ప్రబలుతున్న అంటువ్యాధులు, విష జ్వరాలతో చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు తాకిడి ఎక్కువైందని ఆసుపత్రి సూపర్నెంట్ దినేష్ కుమార్ తెలియజేశారు. గతంలో సాధారణ ఓపి 100 నుండి 150 వరకు ఉండేదని,... ప్రస్తుతం 150 నుండి 400 పై వరకు ఓపి నమోదవుతున్నట్లు సోమవారం మీడియాకు తెలిపారు. మలేరియా, డయేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వ్యాధుల రోగులు ఎక్కువగా వస్తున్నట్లు తెలిపారు. చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సౌకర్యాలు అన్నివేళలలో అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. మందుల కొరత లేదన్నారు. వాతావరణ మార్పులను బట్టి ప్రజలు కొన్ని ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాచి చల్లార్చిన మంచి నీటిని తాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. చుట్టుపక్కల వాతావరణ పరిస్థితులు పరిశుభ్రంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని సూచించారు. జ్వరం, ఇతర వ్యాధుల అనుమానం ఉన్నట్లయితే తక్షణమే దగ్గరలో గల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.





# తిరుపతి ఎస్వీ వర్సిటీకి బాంబు బెదిరింపు

**చంద్రబాబు పర్యటన నేపథ్యంలో పోలీసుల అప్రమత్తం**

**డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర గాలింపు...తనిఖీలు**

**తిరుపతి,అక్టోబర్ 6నీలగిరి వార్త**

తిరుపతి నగరంలో మరోసారి బాంబు బెదిరింపు వ్యవహారం కలకలం రేపింది. సిఎం చంద్రబాబు మంగళవారం తిరుపతి పర్యటన నేపథ్యంలో బెదిరింపులు రావడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. తిరుపతి ఎస్వీ వ్యవసాయ వర్సిటీకి బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. వర్సిటీ దగ్గర సీఎం చంద్రబాబు పర్యటన కోసం హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. హెలిప్యాడ్ దగ్గర ఐఈడీ బాంబులు పెట్టినట్టు ఈ-మెయిల్ వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు హెలిప్యాడ్ పరిసరాల్లో బాంబు స్క్వాడ్, పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే గతంలోనూ తిరుపతి నగరానికి బాంబు

బెదిరింపు మెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. నాలుగు చోట్ల ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలు పేలనున్నాయి.. అంటూ టీటీడీ డోనార్ సెల్‌కు మెయిల్స్ వచ్చాయి. మెయిల్‌తో బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్లతో తిరుపతితోపాటు తిరుమలనూ అధికారులు జల్లెడ పట్టారు. తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు దొరకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, అప్పుడు కూడా.. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఈ బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అసలు బెదిరింపులకు ఎవరు పాల్పడుతున్నారు ..ఎందుకు పాల్పడుతున్నారు..? ఈ బెదిరింపుల వెనక రాజకీయ లేదా వ్యక్తిగత కుట్రలు ఉన్నాయా..? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తాజా బెదిరింపుల నేపథ్యంలో తిరుపతిలో భద్రతను మరింత పెంచారు.

# ముంబై పర్యటనలో మంత్రి లోకేశ్

**టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో భేటీ**

**టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ ఆహ్వానం**

**మరిన్ని పెట్టుబడులు పెట్టాలని వినతి**

**ముంబయి,అక్టోబర్ 6నీలగిరి వార్త**

విశాఖ సిఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించడంతో పాటు, పెట్టుబడులను ఆకర్శించే లక్ష్యంతో ఎపి ఐటి శాఖ మంత్రి లోకేశ్ ముంబైలో పర్యటించారు. ఈ క్రమంలో టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో నారా లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో త్వరలో నిర్వహించ నున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని టాటా గ్రూపు ప్రతినిధులను ఆహ్వానించారు. అలాగే, ఏపీలో జరుగుతోన్న అభివృద్ధిలో టాటా గ్రూపు భాగస్వామ్యం కావాలని, అన్ని రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈవీల ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ర్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, రూఫ్‌టాప్ సోలార్ అభివృద్ధిలో కలిసి పనిచేయాలని, సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్ ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో టాటా ఎలక్సీ సెంటర్ ఏర్పాటు చేయాలని, పలు రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటు ఈ సందర్భంగా కోరారు. శ్రీసిటీలో ఈవీ భాగాలు తయారీ యూనిట్లు స్థాపించాలని కోరారు. భూమి, ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్టక్చర్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, ప్రత్యేక ప్రోత్సాహకాలను సైతం ఇస్తుందని భరోసా ఇచ్చారు.

శ్రీసిటీలో ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో ఉత్పత్తి యూనిట్లు ప్రారంభించాలని కోరిన ఆయన.. టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో ఓఎస్ఏటీ ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ముంబయిలో జరిగిన ఈ భేటీలో టాటా పవర్ రెన్యూవబుల్స్ సీఈవో సంజయ్ కుమార్ బంగా, ఇండియా హోటల్స్ ఎండీ పునీత్ ఛత్వాల్, టాటా ఎలక్సి సీఈవో మనోజ్ రాఘవన్, టాటా ఆటో కాంప్ సీఈవో మనోజ్ కోల్హాత్కర్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సీఈవో సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఈవో వినాయక్ పాయ్, ఎస్‌టీ టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సీఈవో బిమల్ ఖండేల్వాల్ పాల్గొన్నారు. అలాగే, గ్లోబల్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్లాట్‌ఫాం ఈఎస్ఆర్ గ్రూప్ ఇండియా ఇన్వెస్టిమెంట్స్ అధిపతి సాదత్ షా, డైరెక్టర్ (లీజింగ్) ప్రకృత్ మెహతాతోనూ మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ముంబయిలోని తాజ్ ల్యాండ్స్ హోటల్‌లో జరిగిన ఈ భేటీలో ఏపీ సముద్ర ఎగుమతుల కోసం కంటైనర్ స్టేషన్లు, గిడ్డంగుల నిర్మాణం, పోర్టు ఆధారిత లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా వారికి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# ఫసల్ భీమా అమలు చేయనందున రైతులకు నష్టం

**జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు రాజ్ మోహన్ రెడ్డి**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి (ఆత్మకూర్)**

రాష్ట్రం లో ఫసల్ భీమా పథకం అమలు చేయకపోవడంతోనే భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డి ఆరోపించారు. ఆయన సోమవారం నాగిరెడ్డిపేట లో విలేఖరులతో మాట్లాడుతూ మండలం లో ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలకు మాసంజీరా నది వరదల వల్ల మండలం లో వేలాది ఎకరాలు పంటలు మంజీర వరద నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. మండలం లో మంజీర పరివాహక గ్రామాల్లో వేలాది ఎకరాలు ముంపుకుగురై పంట నష్టపోయారని అన్నారు.ప్రభుత్వం ఫసల్ భీమా అమలు చేసి ఉంటే మండలంలో పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేదని పేర్కొన్నారు. వరదల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని ఆయన కోరారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించినా పంటలు నష్టపోయిన రైతులకు లాభం చేకూరలేదని ఆరోపించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను అన్ని స్తానాల్లో పోటీలో నిలబెట్టి, మెజార్టీ స్థానాలను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ ,జిల్లా కార్యవర్గ సభ్యుడు మ్యాకల హన్మండ్లు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు దేవిసింగ్, నాయకులు కిషన్, అనిల్ రెడ్డి, సిద్దు,సాయిలు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

